

హైదరాబాద్ వార్త

# రైలు పట్టాలపై బాల్యం

**బ్రతుకు జీవుడా అనడం తప్ప.. జీవితం తెలియని అనాథ పిల్లలు**

**రైల్వేస్టేషనే అమ్మా, నాన్నా, నిలువెత్తు నీడ**

**సంఘవిద్రోహ శక్తులుగా.. అవిటి భిక్షగాళ్ళుగా మారే అవకాశం**

**అనాథ ఆడ పిల్లలకోసం పొంచి ఉన్న వేశ్యవాటికలు**

నేటి బాలలే రేపటి పౌరులనే నానుడి, నేటి బాల కార్మికులూ, బాల భిక్షగాళ్ళే రేపటి సంఘవిద్రోహ శక్తులుగా మారే పరిస్థితి వచ్చింది. రోజు విడిచి రోజు భాగ్య నగరానికి ఎన్నో ఊళ్ళనుంచి వేలమంది ప్రయాణికులు వస్తూ పోతూ ఉంటారు. తెల్లతెల్లవారుతుండగా వచ్చిన రైళ్ళలోని జనాల గుంపులోకి హుటా హుటీన పరుగందుకుని వస్తున్న బాల కార్మికులు రైలు పెట్టెలో నేలని శుభ్రం చేస్తారు.



హైదరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: అక్కడ ప్రయాణికులు పడేసిన వాటర్ బాటిళ్ళనీ, చెత్తనీ ఏరడమే వీరి ప్రధాన పనిగా పెట్టుకుంటారు. ఏరేసిన చెత్తతో పాటూ, ప్రయాణికులు మర్చిపోయిన వస్తువులూ, పర్సులూ వంటి ఎన్నో సరుకులని వీళ్ళు తీస్కెళ్ళి అమ్మి వచ్చిన చిల్లర డబ్బులతో బ్రతుకు సాగిస్తుంటారు. రైల్వే బోగీలను శుభ్రం చేయడం వీరి డ్యూటీ ఐతే కాదు. ఎవరూ వీరికి చెప్పనూ లేదు. కానీ పైపైన శుభ్రం చేసి ప్రయాణికులిచ్చే డబ్బులకోసం చేతులు చాస్తుంటారు. మిగతా సమయంలో ప్రయాణికుల వద్ద భిక్షాటన చేసి పసి వయస్సులోనే భిక్షగాళ్ళుగా మారి దుర్భరంగా జీవనం సాగిస్తుంటారు. వీరికి తల్లిదండ్రులు లేని కారణంగా రైల్వేస్టేషనే అమ్మై, నాన్నై, నిలువెత్తు నీడయ్యింది. ఇతర బాల కార్మికులూ, జేబులు కొట్టే వాళ్ళూ, భిక్షాటన చేసే హిజ్రాలూ, పగటి వేషగాళ్ళూ వీళ్ళకు తోడయ్యారు. ఈ పసిపిల్లలు సమయాల వారీగా వచ్చే రైళ్ళని గబగబా ఎక్కి పక్క స్టేషన్‌లో దిగిపోతుంటారు. చెత్త ఏరుతున్న క్రమంలో కొందరు పిల్లలు రెప్ప పాటులో పరుగందుకుంటారు. ముఠాలుగా విడిపోయి రాత్రి వచ్చే రైళ్ళలో ఒక బృందం జీవనోపాది వెతుక్కుంటే, పగలు వచ్చే రైళ్ళని అందుకుని మరో బాలుర బృందం జీవనం సాగిస్తుంటుంది. ఇలా మొదలైన కొందరి బాలల జీవితాలని మలుపు తిప్పే మార్గాలకి రెండు తలుపులు తెరుచుకుంటాయి. అవి వీళ్ళకి విద్యా బోధనలు చెప్పే అనాథ శరణాలయాల తలుపు లవ్వచ్చు., ఆ పసివాళ్ళని బాల కార్మికుల నుంచి బలవంతంగా అవిటివాళ్ళని చేసి బిక్షగాళ్ళుగానో, లేక జేబులు కొట్టే పిక్ పాకెటింగ్ పనికి దారితీయించే స్థాయి నుంచీ సంఘవిద్రోహ శక్తులుగానో మార్చేసే బెగ్గింగ్ మాఫియా వాళ్ళ రేకుల షెడ్డు తలుపు కావచ్చు. వీరిలో ఆడపిల్లలుంటే పెద్దవుతున్న కొద్దీ వారి పరిస్థితి మరీ దుర్భరంగా మారే అవకాశం ఉంది. వేశ్యావాటికల్లాంటి చీకటి కూపంలోకి నెట్టి వేయబడిన పసిమొగ్గల జీవితాలెన్నో ఉన్నాయి. వీరిని బాల కార్మికులుగా చేసి మనుషులుగా కాకుండా వస్తువుల్లాగ చూస్తూ రవాణా చేసిన పెద్ద మనుషుల అరాచకాల గురించి వినే ఉన్నాం. ఇలా వారి పరిస్థితి దుర్భరమయ్యే అవకాశం ఒకవైపైతే, ఎవరైనా రైల్వే పోలీసులు గానీ, వీరి జీవితాలకు వెలుగు చూపించి ఆసరా ఇచ్చే మానవత్వం ఉన్న వాళ్ళు మంచో వ్యక్తులు. ప్రయాణికులు గానీ జాలి పడి వీరిని చేరదీసి చదువు చెప్పించచ్చు. కొన్ని సంఘటనలకి కాలమే సమాధానం చెబుతుం దంటారు. కానీ రైలు పట్టాల్లాంటి ఇటువంటి వారి జీవితాలకి తోటి ప్రయాణికులు గానీ, రైల్వేలో పనిచేసే ఉద్యోగులు గానీ, పోలీసులు గానీ, కూలీలు గానీ, స్టేషన్‌లో చిరు వ్యాపారులు గానీ, అనాథ పిల్లల కోసం ఆవిర్భవించిన ప్రైవేటు ఆర్గనైజేషన్లు గానీ.., సాటి మనిషిగా వీళ్ళే సమాధానం చెప్పాలి.

## జూపార్కులో జంతువుల ఉపశమనానికి ఏర్పాట్లు



చార్మినార్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : వేసవి కాలం సందర్భంగా జూ పార్కులోని జంతువులు ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొంద టానికి జూపార్కు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. గత కొద్ది రోజుల నుంచి ఎండలు తీవ్రంగా పెరిగి పోతున్నాయి. ఎండలు కారణంగా జంతువులు, పక్షులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండ ముందు జాగ్రత్తగా జూపార్కులోని జంతువులు ఉండే ఎన్‌క్లోజర్లు వద్ద అన్ని వసతులు కల్పించారు. జూ పార్కుకు చెందిన వెటర్నరీ వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అవసరమైన వైద్య సేవలు అందిస్తున్నారు. హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివారులో ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కును సందర్శించటానికి ప్రతీ రోజు వేలాది మంది పర్యాటకులు వస్తుంటారు. జూపార్కులోని జంతువులను తిలకించి సందర్శకులు ఎంతో అనుభూతికి లోనవుతుంటారు. జూపార్కులోని ఎన్‌క్లోజర్లతో పాటు సఫారీలో ఉన్న 20 పులులు, 20 సింహాలు వద్ద ఏడు ఎయిర్ కూలర్లు ఏర్పాట్లు చేశారు. ఎండ వేడిమిని తట్టుకోలేక సింహాలు, పులులు ఎయిర్ కూలర్లు వద్ద ఉంటున్నాయి. జూపార్కులో ప్రస్తుతం నాలుగు ఏనుగులు ఉన్నాయి. ప్రత్యేకంగా ఏనుగులో కోసం సవర్ బాత్‌లు నెలకొల్పారు. అదే విధంగా ఖడ్గమృగాలు, తాబేళ్లు, జింకలు, జిరాఫీలు కోసం ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశారు. ప్రధానంగా పక్షులు కోసం చల్లని వాతావరణం ఉండేలా తుంగ గడ్డితో గూళ్ల నెలకొల్పారు. జంతువులు, పక్షులకు బలం కోసం బి కాంప్లెక్స్, విటమిన్ సి ట్యాబ్లెట్లను నీళ్లలో కలిపి ఇసు_న్నారు. పక్షులకు పలు రకాల పండ్లు అందిస్తున్నారు. వేసవి కాలంలో జంతువులు, పక్షుల సంరక్షణ కోసం తగిన ఏర్పాట్లు చేశామని జూ పార్కు అధికారులు వెల్లడించారు.



జి.కిషన్‌రెడ్డికి మంగళహారతి పడుతున్న ఓ మహిళా

## కాచిగూడ డివిజన్‌లో జి.కిషన్‌రెడ్డి పర్యటన

హైదరాబాద్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, కార్పోరేటర్ కన్నె ఉమారమేష్‌యాదవ్, బిజెపి సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డా.ఎన్.గౌతంరావు, ఉపాధ్యక్షుడు కన్నె రమేష్‌యాదవ్ సోమవారం కాచిగూడ డివిజన్‌లోని పలు బస్తీలలో విస్తృతంగా పర్యటించారు. తొలుత డివిజన్‌లోని శ్రీరాఘవేంద్రస్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం జి.కిషన్‌రెడ్డి బాలప్పబాడా, కుర్మబస్తీ, లింగంపల్లి చౌరస్తా, వీరన్న గుట్ట బస్తీలలో పాదయాత్ర నిర్వహించారు. మహిళలు మంగళహారతులు పట్టారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను తెలుసుకున్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మరొకసారి బిజెపికి ప్రజలు ఓట్లు వేసి నరేంద్రమోదీని మళ్ళి ప్రధాని మంత్రిగా చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కృష్ణకుమార్, క్షీరసాగర్, హజారిబాబు, సుభాష్‌పటేల్, అశోక్‌కుమార్, అరవింద్, మురళి, సూర్యప్రకాష్, వినోద్, గీతా మూర్తి, శ్యామ్‌రాజ్, మల్లికార్జున్, సంతోష్, బీమ్‌రాజ్, రవియాదవ్, లావణ్య, తార తదితరులు పాల్గొన్నారు.

## ఆకతాయిల అరాచకం

**యువతిపై రంగునీళ్లు ● అడ్డొచ్చిన తల్లిదండ్రులకి కత్తిగాట్లు ● నిర్భయ చట్టం కింద కేసు నమోదు**

హైదరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: హోలీ పండుగ రోజు దొరకలేదని, అనుకోకుండా కనిపించిన యువతిపై రంగునీళ్ళు కుమ్మరించి హేళన చేసిన ఆకతాయి మూక, అడ్డొచ్చిన ఆమె తండ్రి గొంతు కోయడం నగరంలో కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే హైదరాబాద్‌లోని నార్సింగి పరిధిలోని నెమలి నగర్‌కు చెందిన ఓ యువతి సోమవారం ఉదయాన్నే తమ ఇంటి సమీపంలోని పచారీ సామాన్ల దుకాణానికి వెళ్ళింది. సరిగ్గా ఆ సమయంలోనే అక్కడికి వచ్చిన సురేష్, అతని ఆకతాయి మూక ఆ యువతితో అసభ్యంగా ప్రవర్తించారు. హోలీరోజు దొరకకుండా అనూహ్యంగా ఇప్పుడు చిక్కావంటూ వద్దంటున్నా ఆమెపై కోడిగుడ్ల నీచు కలిపిన రంగు నీళ్ళు కుమ్మరించారు. వీరి ఉన్మాధ ప్రవర్తన వల్ల భయపడిపోయిన ఆ యువతి, వారినుంచి తప్పించుకు పారిపోయి ఏడుస్తూ ఇంటికి వెళ్ళింది. కిరాణా దుకాణానికి వెళ్ళిన తమ కూతురు ఏడుస్తూ ఇంటికి రావడంతో ఏమైందని ప్రశ్నించిన ఆమె తల్లిదండ్రులకు జరిగిన విషయాన్ని చెప్పింది. దీంతో ఆమె తండ్రి ఆ ప్రాంతంలోని ఆకతాయిల వద్దకు వెళ్ళి వారిని నిలదీయగా, వారి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దాంతో ఆగ్రహంతో ఉన్మాదిలా రెచ్చిపోయిన సురేష్ స్నేహితుడు ప్రవీణ్, తన వద్దనున్న కత్తితో ఆ యువతి తండ్రిపై దాడి చేసి, అందరూ చూస్తుండగా గొంతు కోశాడు. అడ్డొచ్చిన ఆమె తల్లి పైనా దాడి చేశాడు. ఈ ఆకతాయి మూక నుంచి తప్పించుకున్న ఆ యువతి తల్లిదండ్రులు పోలీసులని ఆశ్రయించగా, అఘమేఘాల మీద రంగంలోకి దిగిన పోలీసులు దాడి చేసిన ప్రవీణ్‌తో పాటూ సురేష్‌నీ, అతని గ్యాంగ్‌లో ఆరుగురినీ బలవంతంగా అరెస్టు చేసి, వారి వద్దనుండి నాలుగు తల్వార్ లాంటి పెద్ద కత్తులని స్వాధీనం చేసుకు న్నారు. వారందరిపై నిర్భయ చట్టం సెక్షన్ 307 కింద కేసు నమోదు చేశారు.

## నగరంలో కోట్ల రూపాయలు సీజ్

**తనిఖీలలో బయట పడ్డ 18 వేల లీటర్ల మద్యం, కోటి రైపాయల విలువ గల ఇతర వస్తువులు**

హైదరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: లోక్ సభ ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో జిల్లాల వారీగా నగరంలోని వివిధ ప్రాంతాలలో జరిగిన పోలీసుల తనిఖీలలో బయటపడ్డ డబ్బు, మద్యం, విలువైన వస్తువుల వివరాలని జీహెచ్‌ఎంసీ కమీషనర్, జిల్లా ఎన్నికల అధికారి అయిన రోనాల్డ్ రోస్ బయట పెట్టారు. ఎన్నికల నియమావళి అమలులో భాగంగా జిల్లా వ్యాప్తంగా తాజాగా రూ. 3.28 లక్షల నగదును అధికారికంగా సీజ్ చేశామన్నారు. దానితో పాటూ ఒక కోటీ పదమూడు లక్షల రూపాయల విలువ గల ఇతర వస్తువులనీ, 18,752 లీటర్ల అక్రమ లిక్కర్‌ను పట్టుకుని 122 కేసులు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. తనిఖీల్లో భాగంగా గడచిన ఇరవై నాలుగు గంటల వ్యవధిలో మరో రూ. 9.54 లక్షలను పట్టుకున్నట్లు తెలిపారు. అంతే కాకుండా రెండువేలకు పైగా లైసెన్సు ఉన్న ఆయుధాలను డిపాజిట్ చేసినట్లు చెప్పారు. కాగా ఐదుగురిపై ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేసి, వారి వద్దనుంచి కూడా ఆరు లైసెన్సున్న ఆయుధాలను డిపాజిట్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు.

## స్నేహానికంటిన రక్తపు మరక

**■ మనస్పర్థలతో సహవాసం ■ కత్తితో పరాచకం ■ అత్తాపూర్‌లో ఘటన**

హైదరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: అత్తాపూర్ ప్రాంతంలోని జరిగిన కత్తివేటు ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. మద్యం మత్తులోని తమ తమ సొంత విషయాల గురించి చర్చించుకుంటున్న ముగ్గరి స్నేహితుల మధ్య బంధం వైరంగా మారి ప్రమాదానికి దారితీసింది. పోలీసుల కథనం ప్రకారం.. సయ్యద్ ముస్తాఫా ఆలీ, అమన్, ఆఫన్ అనే ముగ్గురు స్నేహి తులు అత్తాపూర్‌లో నివాసముంటున్నారు. ముగ్గురూ కలిసి బీర్లు తాగుతూ తమ తమ వ్యక్తిగత విషయాల గురించి చర్చించుకోవడం మొదలు పెట్టారు. వీరి చర్చ చిలికి చిలికి గాలివానయ్యి ముగ్గురిలో ఒకడి ప్రాణానికి ప్రమాదంగా మారింది. అమన్, ఆఫన్‌లు సయ్యద్ ముస్తాఫా ఆలీ తలపై బీరు బాటిల్‌ను పగలగొట్టి, అతడి ఛాతీపై కత్తులతో దాడి చేశారు. వారి రువురూ కోపావేశాల నుంచి తేరుకున్నాకా తమ స్నేహితుడు గాయాలతో అపస్మారక స్థితిలో పడుండడం చూసి భయభ్రాంతులకి గురైన అమన్, ఆఫన్‌లు స్నేహితుడిని రక్షించడం మానేసి సంఘటనా స్థలం నుంచి పారిపోయారు. అక్కడ స్థానికులు విషయం తెలియజేయడంతో హుటాహుటీన చేరుకున్న పోలీసులు గాయాలతో పడున్న ముస్తాఫాని ఆసుపత్రికి తరలిం చారు. స్నేహితుడిపై హత్యా ప్రయత్నం చేసిన ఇద్దరి నిందితులపైనా కేసు నమోదు చేసిన పోలీసులు, వారిని పట్టుకునే ప్రయత్నంలో ఉన్నట్టు తెలి పారు. సంఘటన జరిగిన దగ్గర స్థానికుల ఈ ముగ్గురు మధ్య జరిగిన వివాదానికి కారణాలు ఆరా తీసే పనిలో ఉన్నట్లు అత్తాపూర్ పోలీసులు తెలియజేశారు. గాయాల నుంచి తేరుకున్న తరువాత బాధితుడి నుంచీ, నిందితుల నుంచీ కూడా ఘటనకు చెందిన సమాచారాన్ని రాబడతామని పోలీసువారు పేర్కొన్నారు.

## అక్కాతమ్ముడు అనుమానాస్పద మృతి

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : అనుమానాస్పదస్థితిలో అక్కాతమ్ముడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం రహ్మత్‌నగర్ డివిజన్ పరిధిలోని సంతోషగిరి బస్తీలో బి.సాయి(28) నివాసం ఉంటున్నాడు. గత పదేళ్ళుగా అతని అక్క రాజశ్రీ(30) కూడా తమ్ముని వద్దే ఉంటుంది. నెలలో ఒకటి, రెండు రోజులు మాత్రమే భర్త నర్సింగరావు ఇంటికి వెళ్ళేది. తరచు భర్త వేధిస్తున్నాడని తమ్మునితో చెప్పింది. ఇంటి వద్ద ఇద్దరు కలిసి కల్లు సేవించేవారు. వారం రోజులుగా ఇంటి తలుపులు తీయలేదు. కాగా సోమవారం సంతోషగిరి బస్తీలో సాయి ఉంటున్న ఇంటినుంచి దుర్వాసన రావడంతో చుట్టు పక్కల వారు అనుమానించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వెంటనే అక్కడికి వెళ్ళి ఇంటి తలుపులు తెరిచి చూడగా సాయి, రాజశ్రీలు మృతి చెంది ఉన్నారు. రాజశ్రీ శవం పురుగులు పట్టి దయనీయంగా ఉంది. సాయి మృతదేహం కూడా దుర్వాసన వస్తుంది. పోలీసులు అక్కడి పరిసరాలను పూర్తిగా గమనించి వారం కిందట ఆత్మహత్య చేసుకుని ఉంటారని భావించారు. అయితే మృతదేహాల వద్ద సూసైడ్ నోటును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. భర్త తమ్ముడు పెద్దమ్మ పెద్ద నాన్న, ఎవ్వరు కూడా తనను సరిగా చూసుకో వడం లేదని తనకు బ్రతకాలని లేదని రాజశ్రీ రాసినట్లు లెటరులో దొరికింది. కాగా వారి మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. పోస్టు మార్టం నిమిత్తం ఇద్దరి శవాలను ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



రహ్మత్‌నగర్ సంతోషగిరిలో ఆత్మహత్య చేసుకున్న అక్క రాజశ్రీ, తమ్ముడు

## అత్తాపూర్‌లో దారి దోపిడీ దొంగలు

**24 గంటల వ్యవధిలోనే వరుస చోరీలు**

**భయభ్రాంతులకు గురైన సామాన్యులు**

**నిఘా పెంచనున్న పోలీసు శాఖ**

హైదరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: అత్తాపూర్ పరిసర ప్రాంత ప్రజలని మరోసారి దోపిడీ దొంగల ముఠాలు భయపెడుతున్నాయి. మార్చి 30 శనివారం ఉప్పరపల్లి ప్రాంతంలోని ఉదయాన్నే ముగ్గు వేసి ఇంట్లోకెళ్ళిన వృద్ధురాలిపై, అప్పటికే ఇంట్లో చొరబడిన గుర్తు తెలియని ఆడ దొంగ దాడి చేసి ఆవిడ మెడలోని బంగారు గొలుసు లాక్కెళ్ళిన ఉదంతం మరువక ముందే, మరో దోపిడీ చోటు చేసుకుంది. రాజేంద్రనగర్ ప్రాంతంలో పట్టపగలు నడిరోడ్డుపై కారాపిన దొంగల మూక, అందులోని వ్యక్తిపై దాడి చేసి ఒంటిమీద బంగారం లాక్కుపోయిన ఘటన తాజాగా వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే, సన్‌సిటీకి చెందిన స్వీట్ షాప్ వ్యాపారి కన్నయ్య లాల్ ఆదివారం సాయంకాలం తన కారులో అత్తాపూర్ మీదుగా ప్రయాణిస్తూ, పీవీ ఎక్స్‌ప్రెస్‌వే పిల్లర్ నెంబర్ 182 వద్దకు రాగానే అతడిని కొంతమంది గుర్తు తెలియని దుండుగలు దారి కాసి అడ్డగించారు. ఈ అనూహ్య పణామాన్ని ఊహించని కన్నయ్య లాల్ కారు దిగి తననెందుకు అడ్డగించారంటూ వారితో మాట్లాడే ప్రయత్నం చేయగా, దుండుగలు అతడిపై దాడికి దిగారు. హెల్మెట్లతో అతడిని విచక్షణారహితంగా కొట్టి, అతని ఒంటిపై ఉన్న నాలుగు తులాల బంగారు గొలుసునూ బలవంతంగా లాక్కుని పరారయ్యారు. జనం చూస్తుండగానే ఈ దాడి జరగడంతో అక్కడి స్థానికులూ, వాహనదారులూ భయభ్రాంతులకు గురయ్యారు. స్థానికులందించిన సమాచారంతో అప్రమత్తమైన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నగరంలోని ప్రతీ ప్రాంతంలోనూ విజిబుల్ పోలీసింగ్‌తో పాటూ, పోలీసు గస్తీని పెంచమంటూ స్థానికులు కోరారు.

## వేసవిలో 'విద్యుత్'తో జరభద్రం

**గోదాములు ఇండ్లలో జాగ్రత్తలు తప్పనిసరి**

**అదనపు లోడ్ పడకుండా ఏర్పాట్లు**

**షార్ట్ సర్క్యూట్ నివారణకు ముందస్తు చర్యలు**

**రెండేళ్లకోసారి విద్యుత్‌తీగల తనిఖీ తప్పనిసరి**

హైదరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: ఎండలు మండిపోతున్నాయి. ప్రతిఇంట్లో కూలర్లు, ఏసీల వాడకం ప్రారంభమైంది. తక్కువ ధరలకే మార్కెట్‌లో లభిస్తున్న ఏసీలు, కూలర్లు, ఫ్రిజ్‌లను వాడేందుకు ప్రజలు ఆసక్తి చూపుతుంటారు. ధర తక్కువగా ఉన్న విద్యుత్ పరికరాల వాడకంతో షార్ట్ సర్క్యూట్ జరిగే అవకాశాలున్నాయని హెచ్చరిస్తున్నారు. ఎలక్ట్రికల్ నిపుణులు. వేసవికాలంలో షార్ట్ సర్క్యూట్స్ విద్యుత్ ప్రమాదాలు అధికంగా జరుగుతుంటాయి. మండుతున్న ఎండలకు మంటలు చెలరేగే అవకాశాలు ఎక్కువేనని, కాస్త జాగ్రత్తలు తీసుకుంటే విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చూసుకోవచ్చునని విద్యుత్‌శాఖ తనిఖీ అధికారులు తెలుపుతున్నారు. ఎండకాలంలో గోదామలు, ఆఫీసులు, ఇళ్లలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా పలు జాగ్రత్తలు తీసుకోల్సిందేనని పేర్కొంటున్నారు. వేసవిలో ప్రమాదాలు ఎక్కువగా వాణిజ్య కేంద్రాలు, దుకాణాలు, బహుళ అంతస్తులు, గోదాముల్లో జరుగుతుంటాయి. మాల్స్, షాప్స్ మూసివేసే ముందు పూర్తిగా విద్యుత్ సరఫరా నిలిపివేయాలని అధికారులు సూచిస్తున్నారు. ఏటా ఇళ్ళు, కార్యాలయాల్లో విద్యుత్ వైరింగ్ సిస్టమ్ లైసెన్స్ తీసుకున్న టెక్నిషియన్లతో తనిఖీ చేయించుకుంటే ప్రమాదాలు నివారించవచ్చు. చాలా వరకు ఏళ్ల తరబడి విద్యుత్ తీగలు మార్చకుండా, స్విచ్ బాక్స్‌లు పాతవే వాడుతుంటంతో షార్ట్‌సర్క్యూట్ జరిగే ప్రమాదాలున్నాయని విద్యుత్‌అధికారులు తెలుపుతున్నారు.

**వైరింగ్‌లో జాగ్రత్తలు..** విద్యుత్ వైరింగ్ చేయించేటప్పుడు పూర్తిగా ఐఎస్‌ఐ ప్రమాణాల సామాగ్రినే ఉపయోగించాలి. ఏవస్తువు వాడేందుకు ఎంత విద్యుత్ అవసరపడుతుందో తెలుసుకుని అందుకు అనుగుణంగా ఏర్పాటు చేసుకోవాలి. ఉదాహారణకు 10యాంప్స్ విద్యుత్ వినియోగించే చోట 20యాంప్స్ విద్యుత్ బారం పడే పరికరాలు ఉపయోగిస్తే తీగలు కాలిపోయే అవకాశం ఉంది. ఇళ్లలో, ఆఫీసుల్లో అవసరమున్న మేరకు తగిన లోడ్ ఉన్న విద్యుత్ తీగలు ఉపయోగించాలి. నాసిరకం పరకరాలు వాడటం వల్ల విద్యుత్ వృధా అవుతుందని గుర్తించాలి. ఇన్సులేషన్ పటిష్టంగా ఉండేలా చూసుకోవాలి. ప్రతి ఇంట్లో చిన్న వాణిజ్య భవనాల్లో న్యూట్రల్ పరికరాల కోసం సరిపడితంన ఎర్త్ ఎలక్ట్రోడ్ ఏర్పాటు చేసుకోవాలి. భూమిలోని తేమ, ఉష్ణోగ్రతపై ఎర్తింగ్ సిస్టమ్ ఆదారపడుతోంది. ఎండాకాంలో రక్షణ పరికరాలు సరిగ్గా పనిచేయాలంటే ఎర్తింగ్‌ను సరైన పద్దతిలో ఉంచేందుకు నీరు దొడ్డు ఉప్పు ఉపయోగించాలి. గృహాలు, కార్యాలయాల్లో విద్యుత్ వాడేందుకు పిన్నులు, ప్లగ్‌లు, సాకేట్లను మాత్రమే ఉపయోగించాలి. ఒకే స్విచ్‌బోర్డ్‌కు ఎక్కువ ప్లగ్‌లు ఉపయోగించడంతో లోడ్ పెరుగుతుంది. క ఇళ్లలో కొత్తగా విద్యుత్ ఉపకరణాలు పెట్టేందుకు అవసరమైన కనెక్టడ్ లోడ్ ఉందో లేదో చూసుకోవాలి.

**లోడ్‌కు తగ్గట్టు విద్యుత్‌వాడకం ఉండాలి**

-విద్యుత్ కనెక్షన్ ఉన్నచోట లోడ్ అనుమతి వరకే వినియోగించాలి. పాత విద్యుత్ తీగలున్నా లోడ్ పెరిగితే విద్యుత్ ప్రమాదాలకు ప్రమాదం ఉంటుంది. -విద్యుత్ వైర్లు ఎండలో లేకుండా చూసుకోవాలి. ఎండ వేడికి తీగలపై ఉన్నరబ్బర్ మెత్తబడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. -గృహాలు ఆఫీసుల్లో విద్యుత్ పనులు లైసెన్స్ కలిగిన కాంట్రాక్టర్‌తో చేయించుకోవాలి. తరుచూ తనిఖీలు నిర్వహిస్తుండాలి. -ఎర్తింగ్ సక్రమంగా ఉండేలా చూసుకోవాలి. ఏదైనా షార్ట్‌సర్క్యూట్ జరిగితే ఎర్తింగ్ ఉండటం వల్ల ఎంసీపీ ట్రిప్ అవుతుంది. -విద్యుత్ వైరింగ్‌ను 4.చ.మిల్లీ మీటర్ మందం కలిగిన తీగలు, విద్యుత్ స్విచ్ బాక్స్‌లు మాత్రమే వినియోగించుకోవాలి. -అతుకులు లేని విద్యుత్‌తీగలు వాడాలి. అతుకులు గల విద్యుత్‌తీగలు వాడితే విద్యుత్ సరఫరాలో భారం పెరిగినప్పుడు స్పార్క్స్ వచ్చి విద్యుత్ ప్రమాదాలకు కారణమవుతాయి.

## ఎండలు జాగ్రత్త!

**పార్క్ చేసిన వాహనాల్లో పిల్లలను వదిలేయవద్దు**

**ఎండాకాలంలో వాహనాల్లో వేడి ప్రమాదకరం**

**మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల మధ్య బయటకు రాకూడదు**

**దాహం వేయకపోయినా వీలైనప్పుడల్లా నీరు తాగాలి**

**ప్రజలకు కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ సూచనలు**



హైదరాబాద్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: తీవ్రమైన ఉష్ణోగ్రతలు, వడగాల్పుల సమయంలో ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ప్రత్యేకంగా సూచనలు చేసింది. దాహం వేయకపోయినా వీలైనప్పుడల్లా తగినంత నీరు తాగాలని పేర్కొంది. దాహం వేసేంతవరకు వేచిచూడడం మంచి సూచిక కాదని తెలిపింది. ఫార్క్ చేసిన వాహనాల్లో పిల్లలను లేదా పెంపుడు జంతువులను వదిలి వెళ్ళవద్దనీ, వాహనం లోపల ఉష్ణోగ్రత ప్రమాదకరంగా మారవచ్చని హెచ్చరించారు. బయటకు వెళ్ళేటప్పుడు తాగునీటిని వెంట తీసుకువెళ్ళాలి. ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్‌ను వినినియోగించాలి. నిమ్మరసం, మజ్జిగ, లస్సీ వంటివి ఇంట్లో తయారు చేసిన పానీయాలు, తప్ప కలిపిన పండ్ల రసాలను తీసుకోవాలి. పుచ్చ, కర్భూర, ఆరెంజ్, ద్రాక్ష వంటి అధిక నీటి కంటెంట్ ఉన్న సీజనల్ పండ్లు, కూరగాయలను తినాలి. అలాగే పైనాపిల్, దోసకాయ, పాలకూర లేదా ఇతర స్థానికంగా లభించే పండ్లు, కూరగాయలు తినాలని సూచించింది. సన్నని వదులుగా ఉండే కాటన్ వస్త్రాలను ధరించడం మంచిది. గొడుగు, టోఫి, టవల్ వంటి ఇతర సాంప్రదాయ పద్ధతుల్లో తలను ఎండ వేడి నుంచి రక్షించుకోవాలి. ఎండలో బయటకు వెళ్ళేటప్పుడు బూట్లు లేదా చెప్పులు తప్పనిసరిగా ధరించాలి.

**ఇంకా తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

• బాగా వెంటిలేషన్ ఉన్న చల్లని ప్రదేశాల్లో ఉండాలి. ప్రత్యక్ష సూర్యకాంతి, వేడి గాలులను నిరోధించాలి. పగటిపూట కిటికీలు మూసే ఉంచాలి • ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే బయటకు వెళ్ళేలా ప్రణాళిక రూపొందించుకోవాలి • అనారోగ్యంతో ఉన్నవారు ఎండాకాలంలో ఇతరులకన్నా ఎక్కువ ప్రమాదంలో ఉంటారు. వీరు అదనపు శ్రద్ధ తీసుకోవాలి. మరీ ముఖ్యంగా శిశువులు, చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలు, ఆరుబయట పనిచేసే వ్యక్తులు, మానసిక వ్యాధి ఉన్న వ్యక్తులు, శారీరకంగా అనారోగ్యంతో ఉన్న వ్యక్తులు, గుండె జబ్బులు లేదా అధిక రక్తపోటు ఉన్నవారు జాగ్రత్తలు తీసుకోవాలి • ఒంటరిగా నివసించే వృద్ధులు లేదా అనారోగ్యంతో ఉన్న వారి ఆరోగ్యాన్ని ప్రతిరోజూ పర్యవేక్షించాలి • శరీరాన్ని చల్లబరచడానికి ఫ్యాన్, తడిబట్టలను ఉపయోగించాలి • మధ్యాహ్నం 12 గంటల నుంచి 4 గంటల మధ్య బయటకు రావొద్దు. ఒకవేళ వచ్చినా ఎండలో శారీరకమైన కఠినమైన పనులు చేయకూడదు • తీవ్రమైన ఎండ సమయంలో వంట గదిలో వంట చేయకూడదు. ఒకవేళ చేయాల్సి వస్తే వంటిల్లు వెంటిలేషన్‌తో ఉండాలి. వెంటిలేట్ చేయడానికి తలుపులు, కిటికీలను తెరవాలి • ఆల్కాహాల్, టీ, కాఫీ, శీతల పానియాలు పెద్ద మొత్తంలో చక్కెరతో కూడిన పానీయాలను తీసుకోకూడదు. ఇవి శరీర ద్రవాన్ని కోల్పోవడానికి లేదా కడుపు తిమ్మిరికి కారణం కావచ్చు • ఆరు బయట పనిచేసే కార్మికుల కోసం పని ప్రదేశంలో చల్లని తాగునీటిని అందుబాటులో ఉంచాలి. ప్రతి 20 నిమిషాలకు ఒక గ్లాసు నీరు తాగాలని వారికి చెప్పాలి • సాధారణ మానవ శరీర ఉష్ణోగ్రత 97.5ని ఫారిన్ హీట్ నుండి 98.9ని ఫారీన్ హీట్ ఉండాలి.

## ట్రాఫిక్ పోలీసులు మానవత దృక్పదంతో సహకరించాలి : తలసాని



ట్రాఫిక్ పోలీసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

అడ్డగుట్ట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చిరు వ్యాపారులు తమ వ్యాపారాలను నిర్వహించు కోవాలని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సూచించారు. సోమవారం మోండా డివిజన్‌లోని పాలిక బజార్ ప్రాంతాలలో ట్రాఫిక్, లా అండ్, ఆర్డర్ పోలీసులతో కలిసి పర్యటించారు. అదే విధంగా చిరు వ్యాపారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాదచారులు, వాహన దారులకు ఇబ్బంది కలిగించే విధంగా రోడ్లపైన పుట్‌పాత్ వ్యాపారాలు జరపకూడదని సూచించారు. బండి మెట్టు, పాలిక బజార్, ఓల్డ్ జైలు ఖానా ప్రాంతాల్లో 40 సంవత్సరాల నుంచి వివిధ రకాల వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వారి పట్ల మానవాత దృక్పదంతో పోలీసులు వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆకులరూప, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు అకుల హరిక్రిష్ణ, నాగులు, ఉత్తర మండలం ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజ్, ట్రాఫిక్ సిఐలు రాఘవేందర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి : నివేదిత



5వ వార్డు ఖాకగూడలో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న నివేదిత

కంటోన్మెంట్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ప్రజలుఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తెచ్చి వీలైనంత త్వరలో పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతురు, బిఆర్ఎస్ నాయకురాలు నివేదిత తెలిపారు. సోమవారం 5వ వార్డు ఖాకగూడలో ఆమె పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా మోండా డివిజన్‌లోని లోహియ నగర్‌లో స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆమె దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చొల్లేటి రమేశ్, రేపాల వెంకటేశ్వర్లు, కిరణ్, పెంట శ్రీహరి, భాస్కర్ ముదిరాజ్, నాగేందర్ యాదవ్, మల్లేశ్, గోపాల్, బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీనగర్ డివిజన్‌లో కార్పొరేటర్ పాదయాత్ర



పనులను పరిశీలిస్తున్న గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్

చిక్కడపల్లి, ఏప్రిల్ 1 ప్రభాత వార్త: గాంధీనగర్ డివిజన్‌లో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ వివరించారు. సోమవారం డివిజన్ పరిధిలోని అరుంధతినగర్ బస్తీ సమస్యలను తెలుసుకునేందుకు బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్‌తో కలిసి పర్యటించారు. స్థానికుల ఫిర్యాదుమేరకు పెండింగ్‌లో ఉన్న షాబాద్‌ఫ్లోరింగ్ బండల ఏర్పాటు పనులను తిరిగి ప్రారంభించి వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ వర్క్ఇన్‌స్పెక్టర్ మహేష్‌ను ఆదేశించారు. నిరపయోగంగా ఉన్న ఖాళీస్థలంలో నిర్మించిన స్లాబ్‌ను కూల్చివేసి అదే ప్రాంతంలో ప్రజలకు ఉపయోగకరండా ఉండే విధంగా షెడ్డును నిర్మించాలని బస్తీ వాసుల కోరిక మేరకు త్వరలో షెడ్డు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్‌కు హామీ ఇచ్చారు. మరికొన్ని ప్రాంతాలలో పెండింగ్‌లో ఉన్న పైప్‌లైన్ పనులు, షాబాద్ ఫ్లోరింగ్ ఏర్పాటు తదితర పనులను పూరినత చేస్తామన్నారు. కార్పొరేటర్ వెంట బిజెపి ఓబీసీ మోర్చ అసెంబ్లీ కన్వీనర్ ఎం.ఉమేశ్, ఆకుల సురేందర్, ఆనంద్‌రావు, ప్రశాంత్, సతీష్, అరుంధతినగర్ బస్తీ సంఘం అధ్యక్షుడు మెరుగు శ్రీనివాస్‌యాదవ్, జి.డి.రాజు, శ్రీనివాస్‌గౌడ్, స్థానికులు రాజయ్య, స్వామిగౌడ్, భారతీరాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దేశం గర్వించదగ్గ వ్యక్తి పీవీ

**పీవీ కుమారుడు, పారిశ్రామికవేత్త పీవీ.ప్రభాకరరావు**



కార్యక్రమంలో పాల్గొన్న పీవీ.ప్రభాకరరావు, తనుగుల జితేందర్‌రావు

చిక్కడపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: మాజీ ప్రధానమంత్రి, భారతరత్న డాక్టర్ పీవీ.నరసింహారావు వ్యక్తి కాదు ఒక శక్తి అని ప్రముఖ పారిశ్రామిక వేత్త, పీవీ. కుమారుడు పి.వీ. ప్రభాకరరావు అన్నారు. చరిత్రను తిరగరాసిన మహావ్యక్తి అని అన్నారు. పీ.వీ.నరసింహారావుకు ప్రకటించిన భారతరత్న పురస్కారాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా అందుకోవడం గొప్పగా ఉందన్నారు. అవార్డు స్వీకరించిన అనంతరం నగరానికి వచ్చిన సందర్భంగా సోమవారం విద్యానగర్‌లో టివైజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, సీనియర్ పాత్రికేయుడు డాక్టర్ తనుగుల జితేందర్‌రావు ఆధ్వర్యంలో అభినందన సత్కార కార్యక్రమం జరిగింది. పీవీ.ప్రభాకరరావు మాట్లాడుతూ ఒక ఉన్నతమైన లక్ష్యంతో ముందుకు సాగుతూ తనకు తాను దిశానిర్దేశం చేసుకుంటూ ఉన్నతస్థితికి చేరుకున్న భారతదేశ గర్వించదగ్గ వ్యక్తి పీవీ అని అన్నారు. తండ్రికి దక్కిన గౌరవ పురస్కారాన్ని తను అందుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు. పీవీ తమకు జీవితంలో లక్ష్యాలను నిర్దేశించుకుని తల ఎత్తుకుని ముందుకు సాగాలని చెప్పేవారని గుర్తు చేసుకున్నారు. తమ కుటుంబ సభ్యులంతా నేడు ఉన్నతంగా ఉన్నారంటే తమ బాల్యంలో పీవీ తమకు బోధించిన బోధనలే కారణమన్నారు. కార్యక్రమంలో టివైజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ తనుగుల జితేందర్‌రావు, పీవీ.ప్రభాకరరావు కుమార్తె, జర్నలిస్ట్ దివ్య, ఉమ్మడి మెదక్ జిల్లా టివైజెఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కాటన్ గోదాంలో అగ్నిప్రమాదం



కాటన్ గోదాంలో ఎగిసి పడుతున్న మంటలు

అత్తాపూర్ ఏప్రిల్ 1, ప్రభాతవార్త : రాజేంద్రనగర్ మండలంలోని కాటన్ గోదాంలో భారి ఎత్తున అగ్నిప్రమాదం జరిగిన ఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చేటోచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌తో భారీగా మంటలు ఎగిసిపడ్డడంతో స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారని ఫైర్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని మంటలను రెండు ఫైర్ ఇంజన్ల సహాయంతో అదుపులోకి తీసురావడం జరిగిందని గోదాంలో ఉన్న కాటన్లన్నిటిని జెసిపి, స్థానికులు సహాయంతో బయటికి తరలించామని దాదాపు మూడున్నర గంటల పాటు కష్టపడి మంటలను అదుపులోని తీసుకువచ్చమని తెలిపారు. కేసు నమోదు చేసుకుని ఎలా జరిగిందనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## పోలీసుల తనిఖీలు

చిక్కడపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో చిక్కడపల్లి పోలీసుస్టేషన్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విస్తృతంగా తనిఖీలను ముమ్మరం చేశారు. సోమవారం చిక్కడపల్లి, బాగ్‌లింగంపల్లి, చిక్కడపల్లి మెట్రోస్టేషన్ తదితర ప్రాంతాలను స్థానిక ఇన్‌స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య నేతృత్వంలో పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానం వచ్చిన ప్రతీ వాహనాన్ని తనిఖీ చేసిన తర్వాత పంపించివేస్తున్నారు. తనిఖీలలో ఎస్ఐలు నాగరాజు, కె.శశిపాల్‌రెడ్డి, పి.అభిలాష, ఎం.కోటేశ్వరరావు, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# పేరుకు కిరాణా దుకాణం.. అమ్మేది గంజాయి

### ఐటి కారిడార్‌లో గుప్పుమంటున్న గంజాయి వాసన

గచ్చిబౌలి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: జాతీయ, అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ సంస్థలతో అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే గచ్చిబౌలి ఐటి కారిడార్ ఉడతా సైబరాబాద్‌గా మారిందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఐటి కారిడార్ పరిధిలో డ్రగ్స్, గంజాయి వాసన సందు సందుల్లో గుప్పుమంటుండడం ప్రమాద సంకేతాలను సూచిస్తుంది. ముఖ్యంగా గచ్చిబౌలి ఐటి కారిడార్ మద్యలో ఉన్న నానక్‌రాంగూడ గంజాయి వ్యాపార కేంద్రంగా మారింది. నానక్‌రాంగూడలో సందుసందులో గంజాయి విక్రయ కేంద్రాలు వెలుస్తుండడం ఆందోళన కలిగిస్తుంది. పైకి చిన్నచిన్న కిరాణా దుకాణాలు, టీ స్టాళ్ల ముసుగులో యదేచ్ఛగా గంజాయి విక్రయాలు చేపడుతున్నారు. నానక్‌రాంగూడలో కొన్ని కుటుంబాలు మొత్తం గంజాయి వ్యాపారంలోనే తలమునకలై ఉండడం ఈ ప్రాంతంలో గంజాయి వ్యాపారం ఏ స్థాయిలో కొనసాగుతుందో అర్థం అవుతుంది. గతకొన్ని రోజులుగా నానక్‌రాంగూడలో వరుసగా గంజాయి వి క్రేతలను పోలీసులు అరెస్టు చేస్తుండగా, తాజాగా కిరాణా దుకాణం ముసుగులో గంజాయి విక్రయిస్తున్న మహిళను ఎస్ఓటీ పోలీసులు అరెస్ట్ చేశారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం.. గచ్చిబౌలి ఐటి కారిడార్ పరిధిలోని నానక్‌రాంగూడ లోథా బస్తీలో నివాసం ఉండే అనురాధాభాయి(39) స్థానికంగా ఓ కిరాణా దుకాణం నిర్వహిస్తుంది. సులభంగా డబ్బు సంపాదించడం కోసం కిరాణా దుకాణంలో గంజాయి విక్రయించడం ప్రారంభించింది. దూల్‌పేట నుంచి గంజాయిని కొనుగోలు చేసి తీసుకువచ్చి, చిన్నచిన్న ప్యాకెట్లుగా తయారు చేసి ఎక్కువ ధరకు స్థానికంగా విద్యార్థులు, ఉద్యోగులు, కూలీలకు విక్రయించసాగింది. అనురాధా భాయి గంజాయి వ్యాపారంపై సమాచారం అందుకున్న మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు కిరాణా దుకాణం మీద దాడి చేశారు. ఈ దాడిలో 20వేల రూపాయల విలువైన 300 గ్రాముల(39 ప్యాకెట్లు) గంజాయిని, 1200 నగదు, ఓ సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు అనురాధాభాయిని ఎస్ఓటీ పోలీసులు గచ్చిబౌలి పోలీసులకు అప్పగించారు. గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## ఉప్పల్ ప్రెస్‌క్లబ్‌పై దాడి హేయమైన చర్య

అల్వాల్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: ఉప్పల్ ప్రెస్ క్లబ్‌పై బిజెపి నేతలు చేసిన దాడిని అల్వాల్ ప్రింట్ మీడియా కమిటి అధ్యక్షుడు మక్తాల రాములు ఓ ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. భావ శ్వేచ్ఛ ప్రకటనపై దాడిగా ఆయన అభివర్ణించడం జరిగింది. తమ భావాలను పంచుకునే శ్వేచ్ఛ ప్రతి ఒక్కరికి ఉంటుందన్నారు. ఉప్పల్ ప్రెస్ క్లబ్‌లోకి అక్రమంగా ప్రవేశించడంతో పాటుగా దళితులుపై దాడులు చేయడం పట్ల ఆయన అవేదన వ్యక్తం చేశారు. తమకు నచ్చని వాటికి సంబందించి అంశాలుపై ఎదుటి వారితో చర్చించాలే తప్ప దాడులు చేయడం ఎమిటని ప్రశ్నించారు. మీడియా మొత్తంపై జరిగిన దాడిగా తాము భావిస్తున్నామని తెలిపారు. బిజెపి నేతలు ప్రెస్ క్లబ్‌కు చెందిన ఆస్తులను ద్వంసం చేయడం క్షమించరాని నేరమని స్పష్టం చేశారు.

## అమర వీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నా లెఫ్టినెంట్ జనరల్



అల్వాల్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: సికింద్రాబాద్‌లోని ఎంసిఇఎంఇ కమాండెంట్‌గా లెఫ్టినెంట్ జనరల్ నీరజ్ వర్షణే బాధ్యతలు స్వీకరించారు.ఇంతకు ముందు వరోదరా ఇఎంఇ స్కూల్ కమాండెంట్‌గా పని చేశారు. కార్గిల్ యుద్ధ సమయంలో విశేషమైన సేవలు అందించారు శ్రీనగర్‌లోని వర్క్‌షాప్‌కు కమాండెంట్ విధులు నిర్వహించారు. రాజస్తాన్ తదితర క్లిష్టమైన ప్రాంతాలులో పని చేసిన అనుభవం ఆయనకు ఉంది. ఎన్‌డిఎ తదితర అత్యున్నతమైన విభాగాలులో శిక్షణ పొందారు.

## ఉప్పర్‌పల్లికి 94యు,72బి బస్సులు వేయాలి



రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్ డిపో అసిస్టెంట్ మేనేజర్ రవి కుమార్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఉప్పర్‌పల్లి మహిళలు

మైలార్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : హైదర్‌గూడ ఉప్పర్‌పల్లి మీదుగా ఆర్టీసీ బస్సులను నడిపించాలని కోరుతూ ఉప్పర్‌పల్లి ప్రాంతానికి చెందిన పలువురు మహిళలు సోమవారం రాజేంద్ర నగర్ డిపో అసిస్టెంట్ మేనేజర్ రవి కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. కరోనాకు ముందు ఉప్పర్‌పల్లి మీదుగా రాజేంద్రనగర్ వరకు 94యు,92ఎం బస్సులు నడుస్తుండేవని, కరోనా తర్వాత ఈ నెంబర్లు గల ఆర్టీసీ బస్సులు ప్రధాన రహదారిలో మాత్రమే నడుస్తున్నాయని వారు డిపో అసిస్టెంట్ మేనేజర్‌కు అందజేసిన వినతి పత్రంలో పేర్కొన్నారు. బస్సులు రానందున అనేక కష్టాలకు గురివుతూ హైదర్‌గూడ బస్టాప్ వరకు నడిచి వచ్చి బస్సులను ఎక్కి ప్రయాణం చేస్తున్నామని, అధికారులు స్పందించి పాత పద్ధతిలో యధావిదిగా ఉప్పర్‌పల్లికి 94యు,72బి బస్సులను నడిపించాలని మహిళలు కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఉప్పర్‌పల్లికి చెందిన మహిళలు ఎ.సంధ్య, పుష్ప, ప్రమీల, రమాదేవి, వసంత, మంగ, మనోహర, సుగుణమ్మ, మహిళలు ఉన్నారు.

## 4న కాంగ్రెస్‌లో చేరనున్న ఉద్యమకారుడు కాంతారావు



హైదరాబాద్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారుడు, న్యాయస్థానాల ఉద్యోగుల సంఘం దక్షిణ భారత మాజీ అధ్యక్షుడు బాచరాజు కాంతారావు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. బర్కత్‌పుర నివాసి అయిన కాంతారావు ఈనెల 4న సిఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సి.రోహిన్‌రెడ్డి సారధ్యంలో చేరుతున్నారు. ఈ సందర్భంగా సోమ వారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తొలి దశ తెలం గాణ ఉద్యమంలో జైలు జీవితం గడిపానని, మలి దశ ఉద్యమంలో మాజీ సిఎం కెసిఆర్‌తో కలిసి పనిచేశానని తెలిపారు. అనేక పోరాటాలలో భాగస్వామినయ్యానని తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి పాలనకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. తనతోపాటు బిఆర్ఎస్ నేతలు కాలేరు శ్రీనివాసరావు, ఎడ్ల నరేందర్‌రెడ్డిలు కూడా కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ఆయన తెలిపారు.

## హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సహాయం

బేగంపేట ఏప్రిల్ 1,ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందిన ట్రాఫిక్ హోంగార్డు కృష్ణయాదవ్ కుటుంబానికి ట్రాఫిక్ పోలీసులు బాసటగా నిలిచారు.గడచిన ఏడాది డిశంబరు 3వతేదీన కృష్ణయాదవ్ రోడ్డు ప్రమాదానికి గురై మరణించాడు.ఆయన మరణంతో ఆకుటుంబం ఆర్థికంగా తీవ్రమైన ఇబ్బందులు పడుతుంది.ఆయన భార్య ఇద్దరు కుమార్తెలను పోషించుకునేందుకు ఇబ్బందు లు పడుతున్న విషయం తెల్సుకున్న నార్త్‌జోన్ ట్రాఫిక్ సిబ్బంది రూ 2,50,000లు మొత్తాన్ని విరాళం అందించారు.ఈ మొత్తాన్ని సోమవారం ట్రాఫిక్ డీసీపీ ఎల్.సుబ్బరాయుడు సమక్షంలో కృష్ణయాదవ్ సతీమణికి అందించారు.భవిష్యత్‌లో ఏ అవసరం వచ్చినా ఆ కుటుంబానికి తామంతా మద్దతుగా ఉంటామని ట్రాఫిక్ పోలీసులు ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అడిషినల్ డీసీపీ రంగారావు,ఏసీపీ శంకరరాజు,ఇన్స్‌పెక్టర్లు,ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు సాంకేతిక రంగంలో రాణించాలి



విద్యార్థులకు అవార్డులను, ప్రసంశపత్రాలను అందజేస్తున్న నాగేంద్రప్రతాప్

సైఫాబాద్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: నేటి ప్రపంచీకరణ, కంప్యూటర్ యుగంలో విద్యార్థులు చదువుతోపాటు పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచుకోవాలని ప్రముఖ విద్యా వేత్త నాగేంద్రప్రతాప్ సూచించారు. పోటి ప్రపంచంలో రాణించాలంటే నిత్యం సాంకేతికతను ఎప్పటికప్పుడు నేర్చుకోవాలన్నారు. సోమవారం రవీంద్రభారతిలో సిఎన్ఎపిఎస్ ప్రథమ వార్షికోత్సవ సభ ఘనంగా జరిగింది. ఈ సభలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న నాగేంద్రప్రతాప్ మాట్లాడుతూ ప్రసుత్తం విద్యార్థులు పరీక్షలంటే భయపడుతున్నారని, ఈ విధానాన్ని మార్చుకోవాలని, పరీక్షల సమయంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తగిన ప్రోత్సహాన్ని అందించాలని సూచించారు. సంస్థ నిర్వహించిన పోటీలలో ప్రతిభ కనబకనబరిచిన విద్యార్థులకు ఆయన అవార్డులను, ప్రసంశా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్‌రెడ్డి, రవి పంగళి తదితరులు పాల్గొన్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మహాకుంభాభిషేకం



బోరబండ శ్రీచక్రసహిత శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో మహాకుంభాభిషేకం చేస్తున్న భక్తులు

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : బోరబండలోని శ్రీచక్రసహిత శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ధ్వజ స్థంభ యంత్ర ప్రతిష్ట సహిత మహాకుంభాభిషేక మహోత్సవంలో భాగంగా 5వరోజు సోమవారం ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలయ శిఖర సహిత స్థాపిత సర్వదేవతలకు భక్తులచే మహా కుంభాభిషేకం మహానీరాజన మంత్ర పుష్పములు ఆశీర్వచనములు పండిత సత్కారాలు నిర్వహించారు. ఈపూజ కార్యక్రమాలు శ్రీవిద్య మహావారాహి గీతం శ్రీవిద్య ఉపాసకులు వేదమూర్తులు బ్రహ్మశ్రీ వామన శర్మ గారిచే నిర్వహించబడింది. ఈవేడుకల్లో బ్రహ్మశ్రీ పశర్లపాటి శ్రీనివాస బంగారయ్య శర్మగారి ప్రవచనాలు పిలిపిం చారు. ఈకార్యక్రమంలో దేవాలయ ట్రస్ట్ ముఖ్య సలహాదారులు కోటమృత్ కుమార్ గుప్త, సలహాదారులు సత్యవర్ధన్ గుప్త, ప్రధాన కార్యదర్శి ఆకుతోట విఠల్ గుప్త, ఉపాధ్యక్షులు మురారి శెట్టి కృష్ణమూర్తి గుప్త, కోశాధికారి దుద్దెలన్ల శంకరయ్య గుప్త, ట్రస్ట్ సభ్యులు తిపిరిశెట్టి క్రిష్ణమూర్తి గుప్త, పల్లె వెంకటేషన గుప్త, బూర్గుల లక్ష్మణ్ గుప్త, నేతి వెంకటేష్ గుప్త, దాస ఆంజనేయులు గుప్త, కొమిరి శెట్టి పద్మ శ్రీనువాస్ గుప్త, సరాబు మాధవి శ్రీనువాస్ గుప్త, కాచం నర్సింహ గుప్త, ఐవిఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఊటుకూరి శ్రీనువాస్ గుప్త, నర్సింహ గుప్త, లక్ష్మీ నారాయణ గుప్త పాల్గొన్నారు.

## భక్తి సాహిత్యాన్ని విస్తృతంగా ప్రచారం చేయడం విశేషం

చిక్కడపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: గత ఐదు దశాబ్దాలుగా భక్తిసాహిత్యాన్ని విస్తృతంగా ప్రచారం చేయడం ఎంతో గొప్పదని, ఇది కేవలం ప్రపంచ ప్రఖ్యాత రంగస్థల కళాకారుడు ప్రొఫెసర్ ప్రదీప్ కుమార్‌కే సాధ్యమని ఉస్మానియా విశ్వవిద్యాలయం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ ఆచార్య చింతా గణేష్ అన్నారు. ఉస్మానియా వర్సిటీ భక్తి సాహిత్య సాంస్కృతిక పరిశోధన కేంద్రం సహకారంతో తులసీ భవన్ స్వర్ణోత్సవ వేడుకలతో పాటు రంగస్థల దినోత్స వాన్ని కూడా శనివారం వైభవోపేతంగా జరిగాయి. ప్రొఫెసర్ ప్రదీప్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆచార్య చింతా గణేష్ హాజరై ఉత్సవాలను ప్రారం భించి ప్రసంగించగా సభలో ఎస్‌బిఐ ఉస్మానియా విశ్వవిద్యాలయం బ్రాంచ్ చీఫ్ మేనేజర్ శివాంగికుమార్ గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సిటీ కళాశాల హిందీవిభాగం అధ్యక్షురాలు డాక్టర్ హెచ్‌కె.వందన విజయవంతంగా నిర్వహించగా హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలనుంచి వివిధ కళాశాలల నుంచి వందలాది మంది విద్యార్థినీ విద్యార్థులు నాటక పోటీలలో పాల్గొని దాదాపు 60 మందికి పురస్కారాలను అందించి గౌరవించారు. కార్యక్రమంలో ప్రముఖ సభ్యులు డాక్టర్ వెంకటాచారి, జంగయ్యగౌడ్, భవానీఅశోక్, స్వరాజ్, ప్రొఫెసర్ ధారేశ్వరి, సంధ్య, డాక్టర్ భాగ్యవతి, డాక్టర్ అఫ్సర్ ఉన్నిసా బేగం, పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లీం సోదరులు

## జివిఆర్ కరాటే అకాడమీలో ఇఫ్తార్ విందు

దుండిగల్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని జివిఆర్ కరాటే అకాడమీలో ఇఫ్తార్ విందును నిర్వహించారు. ఈవిందులో ముస్లీం పూర్వవిద్యార్థులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగా అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జీవిఎస్. గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ పండుగలు మతసామరస్యానికి ప్రతీకలు అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా తమ అకాడమీకి చెందిన పూర్వవిద్యార్థులతో పాటు ప్రస్తుత విద్యార్థులు శ్రేయోభిలాషులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రచార రథాలు ప్రారంభం



ప్రచార రథం ప్రారంభిస్తున్న డా.ఎస్.మల్లారెడ్డి

జీడిమెట్ల, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: భారత ప్రధాని నరేంద్ర మోడీ గత పదేళ్ల పాలన, అభివృద్ధిని చూసి పార్లమెంటు ఎన్నికల్లో 400స్థానాలను దాటడమే లక్ష్యంగా యావత్ భారత్‌లోని భాజపా శ్రేణులు పనిచేస్తున్నారు భాజపా రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డా.ఎస్.మల్లారెడ్డి అన్నారు. పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకొని మల్కాజిగిరి అభ్యర్థి ఈటల రాజేందర్ ప్రచార రథాలను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు పార్లమెంటు ఎన్నికల్లో భాజపాకు పట్టం కట్టేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. ఈటలకు అత్యధిక మెజార్టీని అందించడమే ధ్యేయంగా సమన్వయంతో పార్టీ శ్రేణులు పనిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శంకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు రఘుపతి, కేశవ్ యాదవ్, బలరామ్, దుర్యోధనరావు, సతీష్, భీమరాజు, అంజయ్య, భానుగౌడ్, చందు, శ్యామ్‌కిరణ్ పాల్గొన్నారు.

## రోడ్డు గుంతలను పూడ్చిన అధికారులు



అత్తాపూర్ ఏప్రిల్1, ప్రభాతవార్త : రాజేంద్రనగర్ మండల పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ యువకులు గత 10 రోజుల క్రితం జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్‌కు రోడ్డు ప్యాచ్ వర్క్ సమస్యపై వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సోమవారం స్పందించిన అధికారులు బాబుల్ రెడ్డి నగర్ పోచమ్మ టెంపుల్ నుండి హనుమన్ చౌరస్తా వరకు ఉన్న గుంతలను డాంబర్‌తో పూడ్చివేత, ప్యాచ్ వర్క్ పనులు చేసి పూర్తి చేశారు.త్వరగా సమస్యను పరిష్క రించినందుకు స్థానిక యువకులు అధికారులు ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేఖర్, రాజేష్, శివ, మల్లేష్, రమేష్ రెడ్డి, ప్రవీణ్, సన్నీ, కోలపల్లి శ్రీనువాస్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## చానల్ విలేకరి ఆత్మహత్య



బోరబండ పెద్దమ్మనగర్‌లో ఆత్మహత్య చేసుకున్న విలేకరి దేరంగుల రఘు

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : కుటుంబ కలహాలతో ఆత్మహత్య చేసుకున్న ఓ చానల్ విలేకరి బోరబండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పెద్దమ్మనగర్‌లో దేరంగుల రఘు(47) సోమవారం మధ్యాహ్నం ఇంటి వద్ద భార్యతో గొడవ పడటంతో మనస్థాపం చెంది ఇంట్లోనే ఫ్యానుకు ఉరి వేసుకున్నాడు. వెంటనే కుటుంబ సభ్యులు అప్రమత్తమై దగ్గరలో ఉన్న ఓ ప్రవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షలు నిర్వహించి అప్పటికే మృతిచెందినట్లు దృవీకరించారు. బోరబండ పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

## వైభవోపేతంగా ప్రారంభమైన శిఖర ప్రతిష, కుంభాభిషేక మహోత్సవాలు

చిక్కడపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: అన్నమాచార్య, శ్రీవేంకటేశ్వరస్వామి ఒకే గర్భాలయంలో వెలసిన అన్నమయ్యపురంలోని విశిష్ట దేవాలయం శిఖర ప్రతిష, కుంభాభిషేక మహోత్సవాలు వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు ఏప్రిల్ 4వ తేదీ వరకు కొనసాగుతాయి. అన్నమాచార్య భావనావాహిని వ్యవస్థాకురాలు, అన్నమయ్య పదకోకిల, పద్మశ్రీ డాక్టర్ శోభారాజు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఉత్సవాలు వివరించారు. వైఖానసాగమచార్య, పెద్దింటి వెంకటభాస్కర, సత్య నారాయణాచార్యులు నిర్వహణలో ఈ కార్యక్రమం జరుగుతాయి. భక్తులు పెద్దసంఖ్యలో హాజరవడంతో ఆలయం ప్రాంగణం కిక్కిరిసిపోయింది. శిఖర ప్రతిష్ట సందర్భంగా అభిషేకాది విశేష కార్యక్రమాలు నిర్వహించారు.

## సెక్యూరిటీ గార్డు అదృశ్యం


కమ్మరి ప్రశాంత్

కొంపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: సెక్యూరిటీ గార్డ్ అదృశ్యమైన సంఘటన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం బాచుపల్లి రాజీవ్‌గాంధీ నగర్‌కు చెందిన కమ్మరి ప్రశాంత్ (28) ఏ సిటీ ఫెసిలిటీ సెక్యూరిటీ సంస్థలో పనిచేస్తున్నాడు. గత నెల 10వ తారీకు నుంచి కనిపించపోవడంతో 11వ తేదీన అతని అన్న ఫిర్యాదు మేరకు బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## హైదరాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్‌యాదవ్‌ను సన్మానం



గోషామహల్, ఏప్రిల్1 ప్రభాతవార్త :హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి గడ్డంశ్రీనివాస్‌యాదవ్, మాజీహోంశాఖమంత్రి మహమ్ముద్‌అలీ,బిఆర్ఎస్‌నాయకులు శాంతికదేవి, శ్రీనివాస్‌గౌడ్, నరేందర్‌యాదవ్, పోటీచేసిన కాంటెస్ట్‌డ్ అభ్యర్థులలు ఇనాయత్‌అలీబాక్రి,సలావుద్దీన్‌లోధి తదితరులను మర్యాదపూర్వకంగా కలిశారు. పలువురు శ్రీనివాస్‌యాదవ్‌ను శాలువకప్పి సన్మానించారు.ఈసందర్భంగా మాజీముఖ్యమంత్రి కెసిఆర్,మాజీమంత్రి కెటిఆర్‌లు అందరిపై నమ్మకం ఉంచి తనకు టిక్కెట్ ఇచ్చినట్లు చెప్పారు. హైదరాబాద్‌పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని గెలుపు కోసం కలిసికట్టుగా పనిచేయాలన్నారు.

## క్రేన్ ప్రమాదంలో వ్యక్తి మృతి

పేట్ బషీరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: క్రేన్ ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దూలపల్లి పారిశ్రామిక ప్రాంతంలో బీహార్‌కు చెందిన క్రేన్ హెల్పర్ ఓం ప్రకాష్ మహతో (49) క్రేన్ ఆపరేటర్ నిర్లక్ష్యంగా క్రేన్‌ను ఆపరేట్ చేయడంతో క్రేన్ నుండి బెల్ట్ అన్‌లాక్ చేయబడి ఓం ప్రకాష్‌కు ఇనుప హుక్కు తగిలింది. దీంతో అతనికి తీవ్ర గాయాలు కావడంతో రష్ ఆసుపత్రికి తరలించారు. అతని కుమారుని ఫిరా ్యదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న శ్రీగణేష్



బోయిన్‌పల్లి కడక్‌పురాలో ఇఫ్తార్ విందులో కాంగ్రెస్ నేతలు శ్రీగణేష్, ఆర్టీసి మాజీ చైర్మన్ కొత్త సంజీవరెడ్డి తదిరులు

కంటోన్మెంట్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: రంజాన్ ముస్లింల ఉపవాస దీక్షను పురస్కరించుకొని ఆదివారం రాత్రి బోయిన్‌పల్లిలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత ఎన్. శ్రీగణేష్, డాక్టర్ వెన్నెల గద్దర్, ఆర్టీసి మాజీ చైర్మన్ కొత్త సంజీవరెడ్డిలు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలు నిర్వహించే ఉపవాస దీక్షలకు ఎంతో ప్రముఖ్యత ఉందన్నారు.

## హిందూ ముస్లిం సోదరుల మైత్రికి రంజాన్ పండుగ ప్రతీక : బండి రమేష్


ఇఫ్తార్ విందులో పాల్గొన్న బండి రమేష్

కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: హిందూ ముస్లిం సోదర భావానికి ప్రతీక పవిత్రమైన రంజాన్ పండుగ అని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్ పేర్కొన్నారు. ఓల్డ్ బోయిన్‌పల్లిలో అస్లాం ముస్లిం సోదరుడు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో బండి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్‌రెడ్డి, స్థానిక నాయకులు యాదగిరి, చున్ను పాష, హుస్సేన్ స్థానిక ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖలో ట్రాఫిక్ ఒక భాగం: ఇన్‌స్పెక్టర్ నాగయ్య


శిక్షణ పొందుతున్న కానిస్టేబుళ్లకు ట్రాఫిక్ రూల్స్‌ను వివరిస్తున్న సిఐ నాగయ్య

కంటోన్మెంట్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: పోలీస్ శాఖలో కానిస్టేబుల్స్‌గా ఎంపికైనా పలురు కానిస్టేబుళ్లకు సోమవారం బోయిన్‌పల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వి.నాగయ్య నేతృత్వంలో శిక్షణ పొందుతున్న కానిస్టేబుళ్లకు ట్రాఫిక్ నియమ నిబంధనలను వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ.ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు దొంగల అరెస్టు


ముగ్గురు నిందితులు

కొంపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: ముగ్గురు దొంగలను బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మియాపూర్‌కు చెందిన ముగ్గురు దొంగలు డ్యాన్స్ మాస్టర్, సింగిడోలు రమణ (27), ఆటో డ్రైవర్ దుద్దురుకు బాలక్రిష్ణ (25), కార్మికుడు సిరిరి రమేష్ (33) వీరు ముగ్గురు గతంలో వేరు వేరు కేసుల్లో ముఠాకు నాయకుడైన నిందితుడు రమణ గతంలో బాచుపల్లి, కెపిహెచ్‌బి పోలీస్ స్టేషన్ పరిధిలో, సైబరాబాద్ పరిధిలో (2 ఆస్తి నేరాలు), బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఏ2, దుద్దురుకు బాలకృష్ణ, ఏ3 సిరిరి రమేష్ ఇద్దరూ (1 ఆస్తి నేరం)లకు పాల్పడ్డారు. బాచుపల్లి క్రైమ్ టీమ్ పోలీసుల సమాచారంతో ఎలక్ట్రిక్ వైర్లను దొంగలించే ముఠా సభ్యలను పట్టుకున్నారు. ఠాణా పరిధిలో కేసులను గుర్తించి ఆర్ఎస్ విలువైన విద్యుత్ వైర్లను స్వాధీనం చేసుకుఆన్నరు. వాటి విలువ రూ. 90.000. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు మియాపూర్‌లోని న్యూ కాలనీకి చేరుకుని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని బాచుపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసులు వారిని విచారించగా ముగ్గురు స్వచ్ఛందంగా రెండు ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడినట్లు అంగీకరించారు. విలాసవంతమైన జీవితాన్ని గడపడం కోసం ఇంట్లో దొంగతనాలకు పథకం వేసి ఒక ముఠాగా ఏర్పడినట్లు తెలిపారు. డిటెక్టివ్ సబ్ ఇన్స్‌పెక్టర్ డి.చంద్రశేఖర్, బాచుపల్లి పోలీస్ బృందం, ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ పర్యవేక్షణలో ఈ కేసును ఛేదించారు.

## పాపిరెడ్డినగర్ బస్తీలోని వాటర్ ప్లాంట్లను తొలగించాలి


ఎమ్మెల్యే గాంధీకి వినతిపత్రం అందజేస్తున్న సంఘం సభ్యులు

కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: పాపిరెడ్డి నగర్ బస్తీలోని వాటర్ ప్లాంట్లను తొలగించాలంటూ ఎమ్మెల్యేకు స్థానిక సంక్షేమ సంఘం నేతలు వినతిపత్రం అందజేశారు. వేసవికాలం పైగా నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న కూకట్‌పల్లి మండల పరిధిలోని పాపిరెడ్డి నగర్ బస్తీలో అక్రమ వాటర్ ప్లాంట్‌ల నిర్వహణతో బస్తీ వాసులు మరింత నీటి కష్టాలు ఎదుర్కొంటున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. అరకొరగా వస్తున్న నీరు స్థానికులకు సరిపోవడం లేదన్నారు. పాపిరెడ్డి నగర్ బస్తీలో నీటి వ్యాపార కేంద్రాలుగా మారిన వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు నీటిని తోడేస్తు విక్రయిస్తు సొమ్ము చేసుకోవడండో భూర్భ జలాలు అడుగంటి పోయి నీటి కొరత ఏర్పడి బస్తీ వాసులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బస్తి అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి భగవంతరెడ్డి, కోశాధికారి నర్సింహులు ముదిరాజ్, సిహెచ్ రామకృష్ణారెడ్డి, మోహన్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, వీరన్న, సత్యనారాయణ పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడిగా చీరె సత్యనారాయణ

బేగంపేట ఏప్రిల్ 1,ప్రభాతవార్త: బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడిగా చీరె సత్యనారాయణ(శ్రీకాంత్)ను నియమించారు.ఈ మేరకు ఆల్ ఇండియా ఓబీసీ మోర్చా ప్రశిడెంట్ డాక్టర్ లక్ష్మణ్, తెలంగాణా రాష్ట్ర ఓబీసీ మోర్చా ప్రశిడెంట్ ఆనంద్‌గౌడ్ చీరె సత్యనారాయణ(శ్రీకాంత్)కు నియామక పత్రం అందజేసారు.ఈ సందర్భంగా తనను రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడిగా నియమించడంలోసహకరించిన కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి,ఆల్ ఇండియా ఓబీసీ మోర్చా ప్రశిడెంట్ డాక్టర్ లక్ష్మణ్,తెలంగాణా రాష్ట్ర ఓబీసీ మోర్చా ప్రశిడెంట్ ఆనంద్‌గౌడ్‌లకు చీరె సత్యనారాయణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానని అన్నారు.అలాగే సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో బీజేపీ అభ్యర్థికి భారీ విజయం అందించేందుకు కృషి చేస్తానని ఆయన చెప్పారు.తనకు బాధ్యతలు అప్పగించిన బీజేపీ నాయకత్వానికి ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు.

## మద్యం తెచ్చిన మరణం

### మత్తులో జరిగిన గొడవలో సినీ కార్మికుడు బలి

హైదరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: తాగితే వచ్చే వాగుడు ఎన్నో అనర్థాలకి దారి తీస్తుందనే సామెత మరోసారి ఋజువైంది. మద్యం సేవిస్తుండగా జరిగిన వాగ్వివాదం ఒక వ్యక్తి హత్యకు దారితీసిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం పంజాగుట్ట వేంకటరమణ కాలనీలో నివసించే జే.మునిరాజు(28) సినీ పరిశ్రమలోని ఆర్ట్ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తుంటాడు. వివాహితుడైన అతడు గత మూడేళ్ళుగా కృష్ణానగర్‌లో ఒంటరిగానే ఉంటున్నాడు. శనివారం అర్ధరాత్రి 11 గంటల సమయంలో తన మిత్రుడితో కలిసి కృష్ణానగర్ నుండి జూబ్లీహిల్స్ వెళ్ళే దారిలో అన్నపూర్ణా స్టూడియోస్ సమీపంలో మద్యం తాగుతూ మాట్లాడుకుంటుండగా ఇరువురి మద్యా వాగ్వివాదం చోటు చేసుకుంది. ఆ గొడవ పెద్దదవ్వడంతో బీర్ బాటిల్‌ని పగలగొట్టిన స్నేహితుడు, మునిరాజును పొత్తి కడుపులో పొడిచి చంపాడు. అనంతరం అతడక్కడి నుంచి పరారవడంతో సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలంలో ఆధారాలు సేఖరించి కేసును దర్యాప్తు చేస్తున్నారు. ప్రాథమిక దర్యాప్తులో భాగంగా హత్యలో పాల్గొన్న నిందితుడు ఒక్కడేనని అంచనాకు వచ్చారు. ఘటనా స్థలంలో గల సీసీ కెమేరాల ఫుట్టేజులను పరిశీలించిన పోలీసులు నిందితుడి కోసం గాలిస్తున్నారు.

## 'ఏదిప్రగతి' అంశంపై కవితలు, పాటల పోటీలు

చిక్కడపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: వైఎస్ఆర్.మూర్తి చారిటబుల్ ట్రస్ట్, హోపీఫ్రెండ్స్ సర్కిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శ్రామిక దినోత్సవం 'మేడే' సందర్భంగా 'ఏదిప్రగతి' అంశంపై కవితలు, పాటల పోటీలు నిర్వహించబోతున్నట్లు నిర్వాహక సంస్థ అధినేత వైఎస్ఆర్.మూర్తి వివరించారు. కేవలం 15 కవితలను మాత్రమే అంగీకరిస్తామని, 18 పంక్తులకు మించకుండా కవితలు ఉండాలని, వర్డ్‌ఫార్మట్‌లో టైపు చేసిన కవితలు మాత్రమే పంపాలని, కవితలు పంపినవారు స్వయంగా సమావేశానికి రావాలని, 2024 ఏప్రిల్ 20 లేక 21లోగా అందేలా పంపాలన్నారు. అదే విధంగా చక్కని శాస్త్రీయ, జానపద నృత్యాలకు సంబంధించి 16 నుంచి 22 సంవత్సరాల వయస్సు వారికి ఇద్దరికి మాత్రమే అవకాశం ఉంటుందని, పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. పాటలు, కవితలు, నృత్యాలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు, సన్మానాలుంటాయన్నారు.

## మాడిఫైడ్ సైలెన్సర్లు వాడితే కేసులు నమోదు

**ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు.. ట్రాఫిక్ 1డిసీపీ సుబ్బరాయుడు**


బేగంపేట ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎక్కువ శబ్దం చేసే సైలన్సర్లను ధ్వంసం చేస్తున్న ట్రాఫిక్ పోలీసులు

బేగంపేట ఏప్రిల్ 1,ప్రభాతవార్త : ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా మోటారు బైకులు మాడిఫైడ్ సైలెన్సర్లను అమర్చి భారీ శబ్దాలు చేస్తూ రోడ్లపై ప్రయాణించే వాహనదారులపై కేసులు నమోదు చేస్తామని నార్త్‌జోన్ ట్రాఫిక్ 1 డీసీపీ సుబ్బరాయుడు హెచ్చరించారు.గడచిన కొద్ది రోజులుగా ఇలాంటి వాహనాలను గుర్తించి ఆయా వాహనాలకు అమర్చిన భారీ శబ్దం చేసే సైలన్సర్లను తొలగించారు.ప్రత్యేక దాడులలో స్వాధీనం చేసుకున్న సుమారు వెయ్యికి పైగా భారీ సైలన్సర్లను సోమవారం బేగంపేట ట్రాఫిక్ ట్రయినింగ్ ఇనిసిట్యూట్ ఆవరణలో రోడ్ రోలర్‌తో తొక్కించారు.ఈ సందర్భంగా డీసీపీ సుబ్బరాయుడు మాట్లాడుతూ మోటారు బైకులకు పెద్ద పెద్ద సైలన్సర్లు అమర్చి భారీ శబ్దాలతో రోడ్లపై ప్రయాణిస్తూ ఇతరులకు ఇబ్బంది కలిగించే వాహనాలను గుర్తించి వారిపై కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. అలాగే రోడ్డు నిబంధనలు పాటించని వాహనదారులపై కూడా కఠిన చర్యలు చేపడుతామని అన్నారు.డ్రంక్ అండ్ డ్రైవ్, రాంగ్ రూట్లో డ్రైవింగ్,రోడ్లపైన అడ్డదిడ్డమైన పార్కింగ్ తో పాటు రేసింగ్ కు పాల్పడుతున్న వారి కోసం ప్రత్యేక బృందాలతో నగరం అంతా నిఘా ఉంచామ న్నారు. వీటితో పాటు సీసీ కెమె రాల నిఘా కూడా ఉంటుంద న్నారు. ప్రత్యేకంగా తయారు చేయించుకున్న సైలన్సర్లను ఏర్పాటు చేసుకున్న 1910మంది వాహనదారులపై కేసులు నమోదు చేసామన్నారు. రానున్న కాలంలో కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనదారులపై కఠిన మైన చర్యలు చేపడతామని ఆయన హెచ్చరించారు. హెల్మెట్ లేని ప్రయాణం, సీటుబెల్టు లేని ప్రయాణం, బ్లాక్ ఫిల్మ్ వేసిన వాహనాలలో ప్రయాణం చేసే వాహనాలపై కేసులు నమోదు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అడిషినల్ డీసీపీ సాలె రంగారావు, ఏసీపీ జి.శంకరరాజు, ఇన్‌స్పెక్టర్లు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక జ్ఞానంతోనే మానసిక ప్రశాంతత

**కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్**


చింతల్ విజయ్‌నగర్‌కాలనీలో శ్రీశ్రీశ్రీ పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్, కార్పొరేటర్ బి.విజయ్ శేఖర్‌గౌడ్, టిఐసిసి గాంధీనగర్ ఐలా చైర్మెన్ స్వామిగౌడ్, ఏర్వ శంకరయ్య

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: ఆధ్యాత్మిక పరిజ్ఞానంతోనే శారీరక, మానసిక ప్రశాంతత సాధ్యమని కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్ అన్నారు. సోమవారం చింతల్ భగత్‌సింగ్‌నగర్‌పరిధిలోని శ్రీశ్రీశ్రీ భద్రకాళీ సహిత వీరభద్రస్వామి కాలబైరవ, సహిత నవగ్రహ దేవతా విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం విజయ్‌పురి కాలనీలో వెలసిన శ్రీశ్రీశ్రీ పోచమ్మ అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఆయన కార్పొరేటర్ బి.విజయ్‌శేఖర్‌గౌడ్, టిఎస్ఐఐసి గాంధీనగర్ ఐలా చైర్మెన్ స్వామిగౌడ్‌లతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవచింతనతోనే మానసిక ప్రశాంతత సాధ్యమన్నారు. కార్యక్రమంలో చింతల్ భగత్‌సింగ్‌నగర్‌పరిధిలోని శ్రీశ్రీశ్రీ భద్రకాళీ సహిత వీరభద్రస్వామి కాలబైరవ, సహిత నవగ్రహ దేవతా విగ్రహ ప్రతిష్టాపన నిర్వాహకులు మూల బసవరాజ్, కళ్యాణరావు, రాజప్ప, రాజయ్య స్వామి, రామయ్యస్వామి, ప్రకాష్, దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలరు జక్కుల కృష్ణయాదవ్, సుభాష్‌నగర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పోలె శ్రీకాంత్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వరహించారు.

**విజయ్‌నగర్‌కాలనీలో...** చింతల్ విజయ్‌పురి కాలనీలోని శ్రీశ్రీశ్రీ పోచమ్మ అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం కుత్బుల్లాపూర్ శాసన సభ్యులు కె.పి.వివేకానంద్, కార్పొరేటర్ బి.విజయ్‌శేఖర్‌గౌడ్‌ల నేతృత్వంలో కన్నుల పండువగా నిర్వహించారు. కాలనీ సంక్షేమ సంఘ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం.డి. రియాజ్, ప్రధానకార్యదర్శి మల్లం శ్రీనివాస్‌గౌడ్, అధ్యక్షులు బాలునేత, శ్రీధర్, సుజాత, మహేష్, మాజీ అధ్యక్షులు చంద్రశేఖర్‌గౌడ్, కోశాధికారి శశి నరసింహ్మాగౌడ్, టిఆర్ఎస్ అధ్యక్షులు ఏర్వ శంకరయ్య నేత, స్థానిక నాయకులు జల్దా లక్ష్మీనాథ్, బాస్కర్‌గౌడ్, మారుతీనగర్ సంక్షేమ సంఘ అధ్యక్షులు గణేష్, మాజీ అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు మదన్‌గౌడ్, ఎల్లేశ్‌ల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కాలనీలోని శ్రీశ్రీశ్రీ పోచమ్మ అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్టాపన నిర్వహించారు. ఈసందర్భంగా మల్లం శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ విజయ్‌నగర్ కాలనీ ఏర్పడ్డ మొదటి నుండి కార్పొరేటర్ బి.విజయ్ శేఖర్‌గౌడ్, స్థానిక శాసనసభ్యులు కె.పి.వివేకానంద్‌లు తమ కాలనీ సంక్షేమానికి చేదోడువాదోడుగా నిలిచి ప్రోత్సహిస్తున్నారని కొనియాడారు.

## కంటోన్మెంట్ బోర్డు ఛీఫ్ ఇంజనీర్లుగా బాధ్యతలు చేపట్టిన ఉమా శంకర్

కంటోన్మెంట్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఇంజనీరింగ్ విభాగంలో పని చేస్తున్న ఇంజనీర్ సి.హెచ్.ఉమా శంకర్,ఫనికుమార్‌లు సోమవారం పదోన్నతిపై ఛీఫ్ ఇంజనీర్లుగా బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు పనిచేసిన ఇంజనీర్లు గోపాలక్రిష్ణ దాస్, బాలక్రిష్ణలు పదవీ విరమణ చేసిన సందర్భంగా వారి స్థానంలో ఛీఫ్ ఇంజనీర్లుగా సి.హెచ్.ఉమాశంకర్,టౌన్ ప్లానర్‌గా ఫనికుమార్‌లను నియమించినట్లు బోర్డు సిఈఓ మధుకర్ నాయక్ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సహకరించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్**

కొడంగల్, ఏప్రిల్ 1ప్రభాతవార్త: పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు.స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు ప్రతి రాజకీయ నాయకుడు నడుచుకోవాలని సూచించారు.పార్టీల ప్రతినిధులు పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలన్నారు.


నగరంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న మోడల్స్

## చలివేంద్రం కేంద్రం ప్రారంభం

శామీర్‌పేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: పెరుగుతున్న ఎండలతో ప్రయాణీకులు, ప్రజలు త్రాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నందున వారి దాహార్తిని తీర్చటం కోసం (త్రాగునీరు, లస్సీ) శ్రీరామ ఆటో యూనియన్ వారు అలియాబాద్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన అమృత చలివేంద్రం కేంద్రాన్ని జిల్లా కాంగ్రెస్ నాయకులు కంఠం కృష్ణారెడ్డి ప్రారంభించారు. తత్వదర్శి, బ్రహ్మదర్శి, దేవదర్శిల సౌజన్యంతో అమృత చలివేంద్రం కేంద్రాన్ని శ్రీరామా ఆటోయూనియన్ వారు ప్రయాణీకులకు, ప్రజలకు సేవలు అందించటానికి దాహార్తిని తీర్చటానికి ఏర్పాటు చేశారు. సోమవారం శామీర్‌పేట మండలం అలియాబాద్ చౌరస్తా బస్టాప్ వద్ద ప్రయాణీకుల, ప్రజల కోసం త్రాగునీరు, లస్సీ అందించటానికి అమృత చలి వేంద్రంను ఆయన శ్రీరామా ఆటో యూనియన్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగ జిల్లా కాంగ్రెస్ నాయకులు కంఠం కృష్ణారెడ్డి మాట్లాడుతూ రోజురోజుకు ఎండలు విపరీతంగ పెరుగుతున్నందున దీన్ని దృష్టిలో ఉంచుకుని శ్రీరామా ఆటో యూనియన్ వారు, తత్వదర్శిని, బ్రహ్మదర్శిని, దేవదర్శినిల సౌజన్యంతో అమృత చలివేంద్రం కేంద్రాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయమని సేవా కార్యక్రమంగా ఏర్పాటు చేయటం ప్రశంసనీయమన్నారు. ప్రజలకు, ప్రయాణీకుల కోసం ప్రతి ఏటా వీరు అమృత చలివేంద్రం కేంద్రాన్ని ఏర్పాటు చేయటం జరుగుతుందని కృష్ణారెడ్డి తెలిపారు. రాజీవ్‌రహదారిన, అలియాబాద్ నుంచి లక్ష్మాపూర్ వరకు వివిధ గ్రామాల వారు ఈ రూట్‌లో రాకపోకలు నిర్వహించే వారికి ఈ అమృత చలివేంద్రం ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాదె వెంకటేశ, ఆటో యూనియన్ అధ్యక్షులు గొలుసుల కరుణాకర్, మాజీ అధ్యక్షులు తాడెం యాదగిరి, రసినఫిక్, శ్రీనివాస్, చిరంజీవి, సేవా సంస్థ నుంచి చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

చార్మినార్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదంలో ఓ లారీ డ్రైవర్ తీవ్ర గాయాల పాలైన సంఘటన బహదూర్‌పుర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. ముషీరాబాద్ ప్రాంతానికి చెందిన మహ్మద్ జబ్బార్ (50) వృత్తి రీత్యా లారీ డ్రైవర్. కాగా ఆదివారం రాత్రి జూ పార్కు వద్ద జబ్బార్ లారీని నిలిపి టైర్లల్లో గాలి చూస్తున్నాడు.అదే సమయంలో వెనుక నుంచి వచ్చిన కేరళకు చెందిన మరో లారీ జూపార్కు వద్ద ఆగి ఉన్న లా రీని రాసుకుని పోయింది.ఈ సంఘనటలో లారీ డ్రైవర్ జబ్బార్ కాలుకు తీవ్ర గాయాలు అయ్యాయి.తీవ్ర గాయాల పాలైన లారీ డ్రైవర్ జబ్బార్ ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.ప్రమాదానికి కారకుడైన కేళకు చెందిన లారీ డ్రైవర్ ఆమన్‌దీప్‌ను పోలీసులు అదుపులోకీ తీసుని విచారిస్తున్నారు.

## అంబరాన్నంటిన విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

### హాజరైన పలువురు ప్రముఖులు

ఆమనగల్లు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామంలో కొనసాగుతున్న శ్రీ సురమాంబ సాహిత కంఠమేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ ఉత్సవాలు అంబరాన్నంటాయి. విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంతో గ్రామంలో పండగ వాతావరణం సంతరించుకుంది. వేదపండితుల మంత్రోచ్ఛరణలతో సంప్రదాయ రీతిలో శ్రీ సురమాంబ సాహిత కంఠమేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన అంగరంగ వైభవంగా సాగింది. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, సినీ నటుడు సీనియర్ నరేశ్, జాతీయ బీసీ కమీషన్ మాజీ సభ్యుడు బీజేపీ నేత టి.ఆచారి, ప్రముఖులు రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి,, డీసీపీ వి. శ్రీనివాస్, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ సత్యం, టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, ఉప్పల ఛారిట్రబుల్ ట్రస్టు చైర్మన్, తలకొండపల్లి జడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్‌గుప్త, దశరథ్‌నాయక్, మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, కండె హరిప్రసాద్, యాట నర్సింహ్మా, విక్రమ్, గోవింద్ కొండయ్యలు హాజరైనారు. ఆలయ మర్యాదలతో ఉత్సవ కమిటీ సభ్యులు అతిథులను సన్మానించి తీర్థప్రసాదాలను అందజేశారు. నూతన ఆలయం వద్ద విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం ఉదయం నుండే ప్రత్యేక పూజలతో ఆరంభమైంది. వేదపండితులు నవీన్‌శర్మ సారథ్యంలో పండితులు శాస్రోక్తంగా విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు వైభవంగా కన్నుల పండువగా నిర్వహించారు. మహోత్సవ కార్యక్రమానికి అన్ని వర్గాల భక్తులు పెద్దసంఖ్యలో హాజరైనారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు వల్లభదాసు వీరేష్‌గౌడ్, భోందయ్యగౌడ్, రామ్‌గౌడ్, కొప్పుల శేఖర్‌గౌడ్, శ్రీనుగౌడ్, రావిగౌడ్, వల్లభదాసు తిర్పతయ్యగౌడ్, బాలరాజుగౌడ్, కర్నాటి బాల్‌రాజ్‌గౌడ్, కృష్ణగౌడ్, నారాయణ, శేఖర్‌గౌడ్, శ్రీనుగౌడ్ పాల్గొన్నారు.

## నేడు చేవెళ్లకు సిఎం సలహాదారుడు

చేవెళ్ల, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : నేడు చేవెళ్లకు తెలంగాణ రాష్ట్ర ముఖ్య సలహాదారు వేం నరేందర్‌రెడ్డి రానున్నట్లు చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి తెలిపారు. ఈయన సోమవారం ఒక ప్రకటనలో తెలుపుతూ... నేడు చేవెళ్ల నియోజకవర్గం పరిధిలో ఉన్నటువంటి భూత్ మెంబర్ల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కావున చేవెళ్ల మండల పరిదిలోని అన్ని గ్రామాల భూత్ ఏజెంట్లు, ముఖ్య నాయకులు,కార్యకర్తలు తప్పకుండా హాజరు కావాలని తెలిపారు. ఈ సమావేశం చేవెళ్ల మండల కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్‌లో ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య సలహాదారు, చేవెళ్ల పార్లమెంట్ ఇన్‌చార్జీ వేం నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి,డిసిసి అధ్యక్షులు చల్ల నరసింహా రెడ్డి, చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ నియో జకవర్గం ఇన్‌చార్జి పామెన భీంభరత్‌లు విచ్చేయుచున్నారని పేర్కొన్నారు.


**IN THE COURT OF THE XIX-ADDL JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD.**
**O.S. No. 797 of 2024**

Between:
**1) Sri. Namburi Mallikarjuna Rao,** S/o. Late. Sri. Namburi Venkateshwara Rao, aged about 52 years, Occ: Pvt. Employee, (Aadhaar No. xxxx xxxx 7821)
**2) Smt. N. Sasikala,** D/o. Late. Sri. Namburi Venkateshwara Rao, aged about 54 years, Occupation: Employee, (Aadhar No. xxxx xxxx 7668). Both are R/o. 16-11-405/60, S.B.I Officers Colony, Moosarambagh, Hyderabad-500036 **...Plaintiffs**
AND
**1) The Tahsildar,** Saidabad Mandal Revenue Office, Hyderabad District, Office at H.No.17-1-383/A/9/2, Vinaynagar, Champapet Road, Nagarjuna Sagar Road, Hyderabad-500059
**2) All Concerned**
**3) Smt. Namburi Venkata Laxmi,** W/o. Sri. A.V.N.N Gupta, (D/o. Late. Sri. Namburi Venkateshwara Rao), aged about 61 years, Occ: Retired Employee, R/o. Flat No. 201, NMR's Arnica, Sinkanderguda Bandlaguda Jagir, Ranga Reddy-500086
**4) Sri. Namburi Venkata Krishna,** S/o. Late. Sri. Namburi Venkateshwara Rao, aged about 56 years, Occ: Pvt. Employee, R/o. H.No. 27-1-102/64, FF-210, Sri Lakshmi Towers, 17th Ward, Mucharla Vari Lay out 27 Block, Palakol (Mandal), West Godavari, Andhra Pradesh-534260 **...Defendants**
To,
**All Concerned (2nd Defendant)**
Whereas the above-named plaintiffs have filed the above suit seeking to declare plaintiffs and defendant No's. 3 & 4 as the legal heirs of their parents, namely Late Sri Namburi Venkateshwara Rao and Smt. Namburi Vijaya Laxmi Pandit, who were died on 21.08.1984, and 5.06.2020, respectively. And wherein the Hon'ble court has passed orders permitting the plaintiffs to serve substitute summons against All concerned. Hence, All concerned are hereby directed to be present before the aforementioned court on **24.04.2024, at 10:30 am,** either in person or through an advocate, failing which the matter will be decided ex-parte against you.
(BY ORDER OF THE COURT)
**Sd/- T. KIRAN KANTH REDDY**
**N. RAKESH REDDY**
**ADVOCATES**
H.No.11-15-146/1, Flat No.G-1, Sai Ayyappa Nilayam, J.B.Colony, Road No.3, Saroornagar, Hyderabad-35, **Ph.No.9246164335**

**PUBLIC NOTICE**
**IN THE COURT OF THE 1st JUNIOR CIVIL JUDGE:: C.C.C.:: SECUNDERAB AD**
**I.A.NO. 1 OF 2019**
**IN**
**O.S.N0.208 OF 2018**
BETWEEN
**State Bank of India,** RACPC, Hyderabad through APHB Branch, Kukatpally, R.R.District by SARC, Patny Centre, Secunderabad rep.by its chief Manager. **...Petitioner/Plaintiff**
And
**1. Robba Shiva Kumar**
**2. Robba Ramu**
**...Respondents/Defendants**
**NOTICE**
To,
**1. Robba Shiva Kumar** S/o Ramu aged 27 yrs,
**2. Robba Ramu** S/o R. Konda Babu aged 50 yrs,
both 1 & 2 are residing at H.No. 8-237/6, Sai Nagar, Chintal, HMT Road, Hyderabad- 500054
Take Notice that, the above named petitioner/plaintiff filed the I.A.No.1 of 2019 in the above suit praying for restoration of the O.S.No.208/2018 by setting aside the Exparte dismissal order dt. 13-11-2018 passed by this Hon'ble court. You are the Respondents 1 and 2 in the above I.A and defendants No.1 & 2 in the above suit. You are hereby summoned to appear before the Hon'ble court in person or through your Advocate on the **8-4-2024 at 10.30 A.M** in default of your appearance on the day afore mentioned, the I.A in the suit will be heard and determined in your absence.
//BY ORDER OF THE COURT//
**Sd/- A.V.S. RAMAKRISHNA**
**Advocate**
5-34, Durga Nagar, Dilsukh Nagar, Hyderabad

**IN THE COURT OF THE HON'BLE 1ST JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT: AT SECUNDERABAD**
**O.S NO. 415 OF 2022**
**Between:**
**CANARA BANK (erstwhile SYNDICATE BANK), BOLARUM BRANCH ...Plaintiff**
**AND**
**SMT. SHIRISHA & another ...Defendants**
**SUMMONS**
**To,**
**1) SMT. SHIRISHA, W/o P. Anil Reddy, Age 36 Years, R/o. H. No. 1-21-94, West Venkatapuram, Bank Colony, Alwal, Secunderabad-500010 Ph. No. 9963449963.**
**2) SRI. ANIL KUMAR, S/o P. Raji Reddy, Age 37 Years, R/o. H. No. 1-21-94, West Venkatapuram, Bank Colony, Alwal, Secunderabad-500010 Ph. No. 9052383456.**
**...DEFENDANTS**
Take Notice that the Plaintiff has filed the above O.S. for recovery of money of **Rs.5,93,207.87Ps.** along with cost and subsequent interest against both of you. The summons/notices sent to both of you have been returned un-served now this Hon'ble Court doth order you to appear before this Hon'ble Court on **29-04-2024** at 10.30 A.M. either in person or through a pleader and show cause the prayer should not be considered failing which the O.S. will be decided as per law in your absence.
**//BY ORDER OF THE COURT//**
**P.NAGA DURGA PRASAD**
**Advocate**

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందులు: ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



ఇఫ్తార్‌లో ఖర్జూరా పండ్లను అందజేస్తున్న సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, ఏ ప్రిల్ 1 ప్రభాతవార్త:** మత సామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందులు నిలుస్తున్నాయని రాష్ట్ర మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 4వ డివిజన్ సౌభాగ్యపురం కాలనీలో స్థానిక ముస్లింల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లింల ప్రార్థనల అనంతరం ఆమె పండ్లను అందజేసి ఉపవాస దీక్షలను విరమింపజేశారు. అయితే ఇఫ్తార్‌ను పురస్కరించుకొని ఆమె మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలనలో నాటి సిఎం కెసిఆర్ సారథ్యంలో ముస్లిం సంక్షేమానికి పెద్ద పీట వేసిందని అన్నారు. ప్రతి రంజాన్ సందర్భంగా ముస్లిం కుటుంబాలకు తోఫాలను పంపిణీ చేసిందని ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సంరెడ్డి స్వప్న వెంకట్‌రెడ్డి, కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి, ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్, కార్పొరేటర్లు ఏనుగు రాంరెడ్డి, ముత్యాల లలిత కృష్ణ, భాగ్యనగర్ సొసైటీ డైరెక్టర్ చప్పిడి కొండల్‌రెడ్డి, నాయకులు నిమ్మల నరేందర్‌గౌడ్, బొర్ర మాధవరెడ్డి, రామిడి తూఫాన్‌రెడ్డి, మల్గారి శ్రీపాల్‌రెడ్డి, విశాఖనగర్ కాలనీ అధ్యక్షుడు రామిడి సుభాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిఎన్ఎపిఎన్ పోటీల్లో నారాయణ విద్యార్థికి జాతీయ స్థాయిలో అవార్డు



అవార్డు అందుకుంటున్న విద్యార్థి శ్రేయాస్

**సరూర్‌నగర్, ఏ ప్రిల్ 1 ప్రభాతవార్త:** నగరంలోని రవీంద్రభారతిలో జరిగిన సిఎన్ఎపిఎస్ పోటీ పరీక్షల్లో మీర్‌పేట్ నారాయణ ఐఐటి ఒలంపియాడ్ పాఠశాల ఈ ఛాంప్స్ ఐదవతరగతి విద్యార్థి శ్రేయాస్ జాతీయ స్థాయిలో 2వ ర్యాంకును సాధించి అవార్డును అందుకున్నారు. విద్యార్థులకు ప్రతిభ విషయంలో పోటీ తత్వాన్ని పెంపొందించి వారిలో దాగిఉన్న మేధోశక్తిని వెలికి తీయడానికి ఉద్దేశించిన ఈ పరీక్షల్లో సత్తా చాటిన శ్రేయస్ ర్యాంకును సాధించి ముఖ్య అతిథులు నాగేంద్ర ప్రతాప్, గోపాల్‌రెడ్డి చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ ఎజిఎం, ప్రినిపాళ్లు, ఎడి, విపిలతో పాటు ఈ-ఛాంప్స్ బృందం తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ పటిష్టతకు కృషి : భరత్



భరత్‌ను సన్మానిస్తున్న నాయకులు, కార్యకర్తలు

**మలక్‌పేట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** బిజెపి పార్టీ పటిష్టతకు కృషి చేస్తామని భాగ్యనగర్ జిల్లా బిజెవైఎం అధ్యక్షుడు ఎ.భరత్ పేర్కొన్నారు. బిజెవైఎం భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన భరత్‌ను మూసారాంబాగ్‌లోని ఆయన నివాసంలో పలువురు నాయకులు, కార్యకర్తలు కలిసి పుష్పగుచ్ఛాలను అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎళ్లవేళలా అందుబాటులో ఉండి పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామన్నారు. బిజెపితోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రధాని మోడి దేశ ప్రజల సంక్షేమంకోసం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు.కార్యక్రమంలో నాయకులు గౌర దేవేందర్, చందు, సదానంద్, గాయత్రి, గణేష్, రంజిత్, సంతోష్, ఉదయ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్లిబర్డ్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి : డిసి జయంత్

**మలక్‌పేట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** ఎర్లిబర్డ్ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిహెచ్ఎంసి మలక్‌పేట సర్కిల్-6 డిప్యూటీ కమిషనర్ జయంత్ పేర్కొన్నారు. 2024-25 సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్నును ఏప్రిల్ 30వ తేదీలోపు జిహెచ్ఎంసి సిటిజన్ కౌంటర్స్, బిల్ కలెక్టర్లు, మీ సేవా, ఆన్‌లైన్‌లోగాని చెల్లించి 5 శాతం డిస్కౌంట్ పొందవచ్చని వివరించారు. ప్రజలు వెంటనే తమ ఆస్తి పన్నును చెల్లించాలని ఆయన కోరారు.

## వ్యాపార లైసెన్స్ తీసుకోని వారిపై కఠిన చర్యలు తప్పవు: కమిషనర్ సత్యనారాయణరెడ్డి



వ్యాపారులకు లైసెన్సులు అందజేస్తున్న కమిషనర్ సత్యనారాయణరెడ్డి

**తుర్కయంజాల్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని వ్యాపారులు ట్రేడ్ లైసెన్స్ తీసుకొని మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని మున్సిపాలిటీ కమిషనర్ సత్యనారాయణరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యాపార లైసెన్స్ తీసుకోకుండా పలుమార్లు కార్యాలయ ఆదేశాలను బేఖాతరు చేస్తున్న పలువురు వ్యాపారులకు హెచ్చరిక నోటీసులు జారీ చేశారు. టాటా మోటార్స్, మన్నెగూడ రాఘవేంద్ర హోటల్, హనుమాన్ ట్రేడర్స్, ఓం స్వరూప్ మార్బుల్స్, శ్రీ లక్ష్మీ ట్రాక్టర్స్, వీరభద్ర స్వామి పేపర్ మిల్, శ్రీకృష్ణ పెట్రోల్ బంక్, వీఎస్ఆర్ ఫంక్షన్ హాల్, బిఎంఆర్ సార్థ, వేద కన్వెన్షన్, జెఎంఆర్ ఫంక్షన్ హాల్, శివ డిజిటల్ ఫోటో స్టూడియో జాబితాలో ఉన్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరమునకు ముందస్తుగా వ్యాపార లైసెన్సులు రెన్యువల్ చేసుకున్న పలువురు వ్యాపారులను కమిషనర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, ఈఈ హరీష్, భానుమతి, రోజా, కార్తీక్, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐక్యత పెంపొందించడానికి ఇఫ్తార్ విందులు దోహదపడతాయి : ఎమ్మెల్యే అహ్మద్ బలాల



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే బలాల, కార్పొరేటర్ సాలం షాహిద్

**మలక్‌పేట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** ఐక్యత పెంపొందించడానికి ఇఫ్తార్ విందులు దోహదపడతాయని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. చావుని డివిజన్ కార్పొరేటర్ సాలం షాహిద్ ఆధ్వర్యంలో చంచల్‌గూడలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే బలాల ముఖ్యఅతిథిగా విచ్చేసి నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్యేక ప్రార్థలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలాల మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో నియమనిష్టలతో ఉపవాస దీక్షలను కొనసాగిస్తున్న ముస్లింలు ఇతర మతాల నాయకులతో కలిసి ఇఫ్తార్ విందులు జరుపుకోవడంద్వారా మత సామరస్యం పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు విరివిగా ఏర్పాటు చేయాలి :



చలివేంద్రం ప్రారంభిస్తున్న మహిళా మండలి ప్రతినిధులు

**వనస్థలిపురం ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** ఉగాది కూడా దాటకముందే 40డిగ్రీల సెల్సియస్ మార్క్ దాటుతున్న నేటి భయానక వాతావరణంలో భూమాత కాలుష్యం, ప్రజల ఆరోగ్యం, లోపిస్తున్న పచ్చదనాన్ని దృష్టిలో ఉంచుకుని ప్లాస్టిక్ గ్లాసుల స్థానంలో మట్టిలో త్వరగా కలిసి పోయే పేపర్ గ్లాసులు, ప్రాణం తీసేసిన పూల బొకేల స్థానంలో పచ్చదనాన్ని పెంచే పూల మొక్కలను అతిథులకు అందిస్తూ ఆదర్శంగా నిలిచారు. శ్రీ వైష్ణవి జనప్రియ మహిళా మండలి ప్రతినిధులు సోమవారం చింతల్‌కుంట ప్రధాన రహదారిపై షోరూం ప్రక్కన వారు నిర్వహిస్తున్న చలివేంద్రం ప్రారంభోత్సవంలో ఈ దృ శ్యం పర్యావరణ ప్రేమికులను ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఈశ్వరమ్మ యాదవ్, తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు వేములయ్యగౌడ్‌లతో కలిసి జాగృతి అభ్యుదయ సంఘం ఛైర్మన్ భావన శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షురాలు జ్యోతి సాయి మాట్లాడుతూ ఎండా కాలం బాటసారులు, వాహనచోదకుల దాహార్తిని తీర్చేందుకు దశాబ్ద కాలం పైగా ప్రతి సంవత్సరం రెండు నెలలపాటు సభ్యుల, దాతల సహకారంతో చలివేంద్రం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా మండలి ప్రతినిధులు భాగ్యలక్ష్మి, పద్మ, శశికళ, అనుపమలతో పాటు జనప్రియా హోమ్స్ నివాసులు పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్ శ్రీ వెంకటాద్రి కాలనీ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

**సరూర్‌నగర్, ఏ ప్రిల్ 1 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 29వ డివిజన్ బడంగ్‌పేట్ శ్రీ వెంకటాద్రి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా ఎన్.సూరిబాబు నాలుగవ సారి ఎన్నికయ్యారు. స్థానిక డివిజన్ కార్పొరేటర్ పెద్దబావి శోభా ఆనంద్‌రెడ్డి సమక్షంలో కాలనీ సంక్షేమ సంఘానికి 2024-26 సంవత్సరాలకు సంబంధించి నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. ఈ నేపథ్యంలో అధ్యక్షునిగా సూరిబాబు, ఉపాధ్యక్షులు ఎ.సంతోష్ కుమారి, కె.వెంకట్‌రెడ్డి, గౌరవ అధ్యక్షునిగా రత్నాకర్, కార్యనిర్వాహక అధ్యక్షునిగా ఎ.శివాజీ, ప్రధాన కార్యదర్శి ఎన్.నవీన్‌కుమార్, కోశాధికారిగా డాక్టర్ జి.నరేంద్రగౌడ్, సంయుక్త కార్యదర్శులుగా జి.చందు, వి.రాములు, కార్యనిర్వాహక కార్యదర్శులుగా కె.సందీప్, ఎ.శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా బి.స్వప్నారెడ్డి, జివి లక్ష్మి, ఎం.ధనలక్ష్మి, వెంకట్‌రెడ్డి, చంద్రశేఖర్, కాంతారావు, పి.రమేష్, సురేష్‌లు ఎన్నికయ్యారు.

## పండగలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి



ఇఫ్తార్ విందులో పాల్గొన్న మిద్దెల జితేందర్

**సైదాబాద్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో పలు మసీదుల వద్ద ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుల్లో మిద్దెల జితేందర్ పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పేద ముస్లింలకు గిఫ్ట్ పాకెట్స్ అందజేయనున్నట్లు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం

### ఫోన్ కొట్టండి... సమస్యలు చెప్పండి: కమిషనర్

**హయత్‌నగర్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని సరఫరాలో ఎలాంటి అంతరాయాలు ఉన్నా సమస్యను అధికారుల దృష్టికి తీసుకురావాలని పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కమిషనర్ రవీందర్‌రెడ్డి సూచించారు. వేసవి నేపథ్యంలో రిజర్వాయర్లలో నీరు తగ్గి సరఫరా కూడా తగ్గే అవకాశాలున్నాయని ప్రజలు నీటి వృధాను అరికట్టాలన్నారు. నల్లాలు, పైప్‌లైన్ లీకేజీలు, ఇతర సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు పురపాలక, హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులు ఎల్లవేలలా అందుబాటులో ఉంటారని వివరించారు. తాగునీటి సమస్యలపై హెచ్ఎండబ్ల్యూఎస్ డీజీఎం రవీంద్రనాథ్‌వర్మ-99899 89580, హెచ్ఎండబ్ల్యూఎస్ మేనేజరు భగవంతరావు- 79950 10496, మున్సిపాలిటీ కమిషనర్ రవీందర్‌రెడ్డి-90304 13639, మున్సిపల్ డీఈఈ అశోక్‌కుమార్ 94408 69304 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

**5 శాతం పన్ను మినహాయింపు పొందండి...** 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మున్సిపాలిటీ పరిధిలో ఈనెల 30లోగా ఆస్థిపన్నును చెల్లించిన వారికి 5శాతం పన్ను మినహాయింపు సదుపాయం కల్పించినట్లు కమిషనర్ రవీందర్‌రెడ్డి తెలిపారు. వ్యాపార, వాణిజ్య, గృహాల యజమానులు మున్సిపాలిటీ బిల్‌కలెక్టర్లతో పాటు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో సకాలంలో పన్నును చెల్లించి పన్ను మినహాయింపు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# రాకాసి కుక్కలతో కాలనీలలో బెడద

## చిన్నారులను కాటేస్తున్న కనికరించని అధికారులు
## ఎండలు ముదురుతుండడంతో పెరుగుతున్న వీధి కుక్కలు
## ఎన్ని ఫిర్యాదులు చేసినా పట్టించుకోని అధికారులు
## భయాందోళనకు గురవుతున్న చిన్నారుల తల్లిదండ్రులు
## కుక్కల బెడదే లేదంటున్న వెటర్నరీ అధికారులు

**ఎల్.బి.నగర్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** చిన్న బాలుడిని వెంబడించి కరిసిన కుక్కలు మళ్లీ అదే చోట గుంపులుగా తిష్ట వేశాయి. గత వారం రోజులుగా నగరంలో గుంపులు గుంపులుగా ఉన్న కుక్కలు చిన్నారులపై దాడులకు పాల్పడుతున్నాయి. ఈ దాడులలో అంబర్‌పేటకు చెందిన ఓ చిన్నారి మృతి చెందగా ఇప్పటికే చాలామంది చిన్నారులు తీవ్ర గాయాలపా లయ్యారు. కొత్తపేట డివిజన్ మారుతినగర్‌లో 4రోజుల క్రితం పరిమళ క్లాసిక అపార్ట్మెంట్లో వాచ్మాన్‌గా పనిచేసే భాగ్యలక్ష్మి బాలు దంపతుల కొడుకు రిషి(4)ని వెంబడించి కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన విషయం విధితమే. పరిమళ క్లాసికాకు ఎదురుగా ఉన్న మరో అపార్ట్మెంట్లో నివసించేవారు ప్రతిరోజు ఇంట్లో మిగిలిన, పాసిపోయిన పదార్థాలను అపార్ట్మెంట్ ముందు పెట్టడంతో ఈ కాలనీలో కుక్కల బెడద రోజురోజుకు తీవ్రరూపం దాలుస్తుంది. ఆహార పదార్థాలు పెట్టవద్దని గత ఆరు నెలలుగా వారికి ఎన్నిసార్లు చెప్పినప్పటికీ పట్టించుకోకపోగా మా ఇష్టం పెడతాం, కుక్కలను ఏమైనా అంటే పోలీస్ కేసు పెడతామని దబాయి స్తున్నారు. అనిమల్ లవర్స్ మంటూ బాధితుడు రిషి తల్లిదండ్రులపైనే వారు దాడికి ప్రయత్నించారు. ఇంత జరుగుతున్న జిహెచ్ఎంసి వెటర్నరీశాఖ, పోలీసులు కనీసం ఇటువైపు తొంగి చూడకపోవడం వారి పనితనానికి నిదర్శనం. ఓవైపు చిన్నారుల ప్రాణాలుపోతున్న వాటిని లెక్క చేయకుండా తిను పదార్థాలను ఏర్పాటు చేస్తున్న వారి పట్ల కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి కుక్కలను పట్టుకోవడం దాడులకు పాల్పడకుండా వాటిని నిర్మూలించే విషయంలో ఎటువంటి చర్యలు తీసుకోలేదనడానికి రుషిని వెంబడించి గాయపరిచిన చోటే కుక్కలు గుంపులుగా ఉండటమే అందుకు నిదర్శనంగా



ఇంటి ముందు తిష్ట వేసిన కుక్కలు

చెప్పుకోవచ్చు. పట్టుకున్న కుక్కలను పైసలు తీసుకుని వదిలేసిన సిబ్బంది తీరుకూడా వారి పనితనాన్ని బట్టబయలు చేస్తోంది. కాలనీ వెంట ప్రయాణించే చిన్నారులు, మహిళలు, ద్విచక్రవాహనదారుల పరిస్థితి వీధికుక్కల కారణంగా దయనీ యంగా తయారైంది. స్కూలుకు వెళ్లి వచ్చే విద్యార్థులు ఇంటికి వచ్చేవరకు తల్లిదండ్రులు బిక్కుబిక్కు మన పరిస్థితులు నెలకొన్నాయి. ఇంత ప్రమాదకర పరిస్థితులు ఉన్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు తమ నిర్లక్ష్యాన్ని మాత్రం విడక పోవడం వల్ల కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మేయర్ విజయలక్ష్మి పత్రికా ప్రకటన చేసి వదిలేసారని క్షేత్ర స్థాయిలో మాత్రం ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని స్థాని కులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పరిస్థితిని సమీక్షించి వీధి కుక్కల భారి నుంచి కాపాడాలని కోరుతున్నారు.

## సొంతగూటికి చేరుకున్న లింగాల



సిఎం రేవంత్‌రెడ్డితో లింగాల బిక్షపతి గౌడ్, లింగాల నాగేశ్వరరావు

**ఎల్‌బినగర్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** ఎల్బీనగర్ మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ లింగాల నాగేశ్వరరావు తన సొంత గూటికి చేరుకున్నారు. దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉన్న లింగాల నాగేశ్వరరావు పలు రాజకీయ పరిణామాల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అయితే అధికార కాంగ్రెస్ పార్టీ మంత్రులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల సూచన మేరకు ఎట్టకేలకు లింగాల నాగేశ్వరరావు తన సొంత కాంగ్రెస్ పార్టీ చెంతకు చేరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో లింగాల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా లింగాల మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే తమ ప్రయాణం కొనసాగుతుందన్నారు. దశాబ్దాలుగా తాము కాంగ్రెస్ పార్టీ జెండా మోసామని తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి రావడం తమకు ఎంతో సంతోషం కలిగిస్తున్నారని అన్నారు.

## భారతరత్న పివి నర్సింహారావు కూతురు ఎమ్మెల్సీ వాణిదేవికి ఘన స్వాగతం



ఎమ్మెల్సీ వాణిదేవికి స్వాగతం పలుకుతున్న బ్రాహ్మణ సంఘాలు

**సరూర్‌నగర్, ఏ ప్రిల్ 1 ప్రభాతవార్త:** మాజీ ప్రధాని, బహుబాషాకోవిదుడైన స్వర్గీయ పి.వి.నర్సింహారావుకు మరణానంతరం భారత ప్రభుత్వం అతు న్యన్న తమైన భారత రత్న పురస్కారాన్ని ప్రకటించిన నేపథ్యంలో ఢిల్లీలో పురస్కా రాన్ని అందుకొని హైదరాబాద్‌కు తిరిగివచ్చిన ఆయన కూతురు, ఎమ్మెల్సీ సురభి వాణిదేవికి మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన పలు బ్రాహ్మణ సం ఘాలు ఘనస్వాగతం పలికాయి. ఈ సందర్భంగా శంషాబాద్ విమానాశ్రయం వద్ద ఆమెకు స్వాగతం పలికిన మహేశ్వరం నియోజకవర్గ బ్రాహ్మణ సంఘాల ఐక్య వేదిక, బడంగ్‌పేట్, మీర్‌పేట్ నగర బ్రాహ్మణ సేవా సంఘాలు, శ్రీ గాయత్రి సేవా సంఘం, తెలంగాణ శ్రీ వైష్ణవ సేవా సంఘంలకు చెందిన వారు ఆమెను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సన్మానించి పివికి భారతరత్న రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## మీర్‌పేట్‌లో ఘనంగా టిపిఓ దేవానంద్‌కు పదవీ విరమణ వీడ్కోలు అభినందన



దేవానంద్‌ను సన్మానించిన మేయర్ దుర్గ, డిప్యూటీ మేయర్ విక్రంరెడ్డి

**సరూర్‌నగర్, ఏ ప్రిల్ 1 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారి (టిపిఓ)గా పని చేస్తూ పదవీ విరమణ పొందిన పి.దేవానంద్ వీడ్కోలు అభినందన సభ సోమవారం ఘనంగా జరిగింది. మున్సిపల్ శాఖలో సుదీర్ఘ కాలంగా సేవలందించిన ఆయనను మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఆధ్వర్యంలో స్థానిక సిద్దాల దశరథ కాంప్లెక్స్‌లోని కనకదుర్గ కాన్ఫరెన్స్ హాల్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన మేయర్ ముదావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కమీషనర్ పి.చంద్రశేఖర్, పలువురు అధికారులు, కార్పొరేటర్లు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, ఎస్ఇ ఆంజనేయ ప్రసాద్, ఆర్ఓ అంజన్‌కుమార్, మేనేజర్ నూకల వెంకట్‌రెడ్డి, ఎఇఇ శ్రీనివాసులుతో పాటు పలువురు అధికారులు, కార్పొరేటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## మేరు కులస్థులకు నామినేటెడ్ పదవులు కేటాయించాలి : పోల్కం శ్రీనివాస్



సిఎం రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛాలను అందజేస్తున శ్రీనివాస్ తదితరులు

**మలక్‌పేట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** మేరు కులస్థులకు నామినేటెడ్ పదవులు కేటాయించాలని కాంగ్రెస్ ఓబిసి సెల్ సీనియర్ జనరల్ సెక్రటరీ పోల్కం శ్రీనివాస్ పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని ఎఐసిసి కార్యాలయంలో జరిగిన సమావేశానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలను అందజేసి సన్మానించి తన బయోడేటాను అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగత 33 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్న తనకు రాజ్యసభ సభ్యుడిగా, ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని కోరారు. కనీసం కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమించాలని కోరుతూ సిఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో సోనియాగాంధీని కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మేరు యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ఆదిమూలం శంకర్, పోల్కం వినయ్‌రాజ్‌మాలిక్, గంగాపురం దశరథ్, వెన్ను శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విజేతలు ఆదర్శంగా నిలవాలి : ఉప్పల




విజేతలతో ఉప్పల శ్రీనివాస్ గుప్తా

**ఎల్‌బినగర్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** క్రీడల్లో విజయం సాధించిన విజేతలు అందరికీ ఆదర్శంగా నిలవాలని రాష్ట్ర పర్యాటకశాఖ అభివృద్ధి మాజీ చైర్మన్, ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్త పేర్కొన్నారు. రెండు రోజులుగా నాగోల్ డివిజన్ బండ్లగూడ సెంట్రల్ గ్రౌండ్ వాటర్‌బోర్డ్ ఆవరణలో జరుగుతున్న ఖేలో ఇండియా ఉమెన్స్ సైక్లింగ్ లీగ్ విజేతలకు సోమవారం ఉప్పల శ్రీనివాస్‌గుప్తా ముఖ్యఅతిథిగా హాజరై బహుమతులు అందజేశారు. ఈ పోటీలలో మొత్తం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కర్ణాటక, కేరళ, తమిళనాడు నుంచి క్రీడాకారులు 75మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ శారీరక శ్రమతో కూడిన క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయన్నారు. ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో అంకితభావంతో ప్రతిఒక్కరూ పని చేస్తూ క్రీడాకారులను ప్రోత్సహించాలన్నారు. క్రీడాకారులను ప్రోత్సాహించి సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతంగా జీవించాలంటే అనవసరమైన విషయాలు వదిలేసి మంచి అలవాట్లు, సమయపాలన తీసుకునే ఆహారంపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ డాక్టర్ మాక్స్వెల్ ట్రావెర్, జి.కృష్ణమూర్తి, రీజనల్ డైరెక్టర్ ఆర్.జయకుమార్, కమిషనర్ ఓబులేష్, నార్మన్ ఇస్సాకు, అలోసిఎస్, నితీష్, అనిల్, గౌతమ్, సుశీల్‌రావు, పాషా, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## హయత్ నగర్ సర్కిల్ లక్ష్యం రూ.74.01 కోట్లు, వసూలు రూ.74.46 కోట్లు

**ఎల్‌బినగర్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** ఆర్థిక సంవత్సరం 2023-24 ఆస్తి పన్ను వసూళ్లలో హయత్‌నగర్ సర్కిల్ మొదటి స్థానంలో నిలిచింది. జి.హెచ్.యం.సి. కమిషనర్ ఆదేశాల మేరకు ఈ ఆర్థిక సంవత్సరం ఆస్తి పన్ను లక్ష్యాలను సాధించడం జరిగిందని ఉపకమీషనర్ తిప్పర్తి యాదయ్య అన్నారు. హయత్‌నగర్ సర్కిల్ లక్ష్యం రూ.74.01 కోట్లు కాగా రూ.74.46 కోట్లు వసూలు చేసి 100.61 శాతం అధికంగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఎల్.బి.నగర్ జోన్‌లో హయత్‌నగర్ సర్కిల్ మొదటి స్థానంలో నిలిపేందుకు గానూ కృషి చేసిన డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్యను, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లకు, వాల్యుయేషన్ ఆఫీసర్లకు, టాక్స్ ఇన్స్పెక్టర్లకు, బిల్ కలెక్టర్లను కమిషనర్ రోనాల్డ్‌రాస్, ఎల్‌బినగర్ జోనల్ కమిషనర్ పి.ముకుంద్ రెడ్డి అభినందనలు తెలిపారు. అదే విధంగా ఆస్తి పన్ను దారులు ఆర్థిక సంవత్సరం 2024-25 ఎర్లీబర్డ్ స్కీం సద్వినియోగం చేసుకొని 5 శాతం రిబేటు పొందాలని కోరారు.